RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:141 FRIDAY ,OCTOBER 30 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :141 శుక్రవారం, అక్టోబర్ 30, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..



వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

●రామ్‌లీలా మైదానంలో భారీ కార్యక్రమం ●నిరసన వాయిదా ఉండదన్న మల్లికార్జున ఖర్గే ●ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ ●పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు ●ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యమన్న రాహుల్ గాంధీ

102 స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

●102 ఉద్యోగాలకు టీజీపీఎస్సీ నుంచి కొత్త నోటిఫికేషన్
●స్టాటిస్టిక్స్ డిగ్రీ అర్హత ఉన్నవారికి సువర్ణావకాశం
●అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు దరఖాస్తుల స్వీకరణ
●ఎంపికైన వారికి రూ.1.06 లక్షల వరకు వేతనం

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది.





2047 నాటికి దేశ ఆర్థిక ప్రగతిలో రాష్ట్రానిదే కీలక పాత్ర

తెలంగాణ సమగ్ర పురోగతికి కేంద్రం తోడ్పాటు..

ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సన్నాహక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన..

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోంద ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఆరోహణ దిశగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

సన్నబియ్యం పేరుతో నగరంలో ఘరానా దందా



రేషన్ బియ్యానికి బ్రాండెడ్ సంచులు.. రూ.500 బియ్యం రూ.2 వేలకు పైగా ధరకు విక్రయం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమ వ్యాపారులు బ్రాండెడ్ సంచుల్లో నింపి, సన్నబియ్యం పేరుతో భారీ ధరలకు అమ్ముతున్న ఘరానా మోసం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. సివిల్ సప్లైస్, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని పలు రైస్ డిపోల్లో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించడంతో ఈ దందా బట్టబయలైంది. మార్కెట్లో కేవలం రూ. 500 విలువ చేసే రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, ఏకంగా రూ. 2 వేలకు పైగా ధరకు విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న కొందరు వ్యాపారులు వాటిని మిల్లుల్లో పాలిష్ పట్టిస్తున్నారు. ఆ తర్వాత ఆకర్షణీయమైన బ్రాండెడ్ పేర్లున్న సంచుల్లో నింపి, మార్కెట్‌లో కిలో రూ. 80 నుంచి రూ. 100 వరకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం 2లో




రేవంత్ అహంకారంతోనే తెలంగాణలో కరువు..

చంద్రబాబు ముందుచూపే ఏపీకి శ్రీరామరక్ష
కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

తెలంగాణలో ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారం, అలసత్వమే కారణమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మన రాష్ట్రం కంటే తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ముందుచూపుతో ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసుకుని ఏపీలో కరువు లేకుండా చూశారని, ఈ విషయంలో చంద్రబాబును అభినందిస్తున్నానని తెలిపారు. తెలంగాణలో కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని నాలుగు నెలల క్రితమే బీఆర్ఎస్ సూచించినా రేవంత్ రెడ్డి పెడచెవిన పెట్టారని ఆరోపించారు. సీఎం నిర్లక్ష్యం వల్ల గోదావరి నుంచి 750 మిగతా2లో

నిమ్స్‌లో మూడు శాఖల ఏకకాల సోదాలు..!



అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ, ఆహార భద్రత, ఔషధ నియంత్రణ అధికారుల తనిఖీలు

బ్యాలెట్ పద్ధతిలో 4 రాష్ట్రాల ఎన్నికలు

ఎన్డీఏ హవా, కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక రాష్ట్రాల్లో బ్యాలెట్ పత్రాల పద్ధతిలో జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరాశను మూటగట్టుకుంది. కర్ణాటక: అధికారంలో ఉన్న కర్ణాటకలో నాలుగు స్థానాలనూ ఎన్డీఏ కైవసం చేసుకుంది. బెంగళూరు టీచర్స్ నియోజకవర్గంలో జేడీఎస్ అభ్యర్థి ఏపీ రంగనాథ్, కాంగ్రెస్ మిగతా2లో



నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం...!

నిరుత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు...?

దీపావళి లోపైనా భర్తీ చేయాలని కార్యకర్తల వినతి

హైదరాబాద్, అక్టోబర్ 29: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యేల గెలుపు కోసం తీవ్ర కృషి చేశారు. కార్యకర్తల రెక్కల కష్టంతో 2023 డిసెంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా, కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు భర్తీ మిగతా12లో

ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

విద్యార్థులతో కలిసి ర్యాలీ, లేకుంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక..!

తెలంగాణ ప్రతినిధి ప్రతినిధి హైదరాబాద్:రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో 2లో

దీపావళి వేళ కల్తీ రాయుళ్లపై ఉక్కుపాదం

స్వీట్ షాపులపై టీజీ సేఫ్ మెరుపు దాడులు, ఐదు దుకాణాలు సీజ్..

మరో ఐదు సంస్థల లైసెన్సులు సస్పెండ్.. రూ. 16.86 లక్షల నిల్వలు ధ్వంసం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

దీపావళి పండుగ వేళ నగరంలోని మిఠాయి తయారీ కేంద్రాలపై టీజీ సేఫ్ అధికారులు, హైదరాబాద్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మొత్తం 13 బృందాలుగా ఏర్పడి క్యూర్ ప్రాంతంలోని 16 ప్రముఖ స్వీట్ తయారీ, విక్రయమిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

సన్నబియ్యం పేరుతో నగరంలో ఘరానా దందా..!

సివిల్ సప్లైస్, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని పలు రైస్ డిపోల్లో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించడంతో ఈ దందా బట్టబయలైంది. మార్కెట్లో కేవలం రూ.500 విలువ చేసే రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, ఏకంగా రూ.2 వేలకు పైగా ధరకు విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న కొందరు వ్యాపారులు వాటిని మిల్లుల్లో పాలిష్ పట్టిస్తున్నారు. ఆ తర్వాత ఆకర్షణీయమైన బ్రాండెడ్ పేర్లున్న సంచుల్లో నింపి, మార్కెట్‌లో కిలో రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు భారీగా పెరగడాన్ని అవకాశంగా మలుచుకుని ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, సంచులపై ముద్రించిన బరువు కంటే తక్కువ బియ్యం నింపుతున్నారని కొనుగోలుదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈ సోదాలు చేపట్టారు. సంచిపై 26 కిలోలని రాసి లోపల కేవలం 25 కిలోలు మాత్రమే ఉంచి మోసగిస్తున్నారనే ఆరోపణలు నిజమని తేలింది. తనిఖీల్లో భాగంగా అధికారులు పలు డిపోల నుంచి బియ్యం నమూనాలను సేకరించారు. బియ్యం నాణ్యత, నిల్వలు, విక్రయాల తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. వేలాది బస్తాలను గోదాముల్లో అక్రమంగా నిల్వ ఉంచిన దృశ్యాలు సోదాల్లో కనిపించాయి. అధికారులు వస్తున్నారనే సమాచారంతో కొందరు వ్యాపారులు షట్టర్లు మూసేసి పరారయ్యారు. కొన్ని డిపోలు కనీసం ట్రేడ్ లైసెన్స్ కూడా లేకుండా నడుస్తున్నాయనే ఆరోపణలు ఉండటంతో, సంబంధిత రికార్డులను సీజ్ చేసి విచారణ జరుపుతున్నారు. ల్యాబ్ పరీక్షల ఫలితాలు, తనిఖీల్లో గుర్తించిన ఆధారాల ప్రకారం బాధ్యులపై కఠిన కేసులు నమోదు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర బియ్యం బ్లాక్ మార్కెట్‌పై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. విజిలెన్స్ అధికారులతో కలిసి నగరవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశామని, బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. పరిమితికి మించి బియ్యం నిల్వ చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని, తక్కువ బరువుతో సంచులు అమ్మే వ్యాపారుల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తోంది. అయితే పేదల పొట్ట కొట్టి, ఆ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ బ్రాండెడ్ పేరుతో సామాన్యుల జేబులు గుల్ల చేస్తుండటంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. బియ్యం కొనుగోలు చేసేటప్పుడు సంచులపై ఉన్న బరువు, ధర, బ్రాండ్ వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులు వినియోగదారులకు సూచిస్తున్నారు....

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు.

వాయిదా వేయాలని వ్యాపార సంఘాల విజ్ఞప్తి

పండుగల సీజన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్ గాంధీని కోరాయి. పెద్ద ఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు.

తెలంగాణలో 102 స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్థిక, గణాంక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 102 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎంపీఎస్ఓ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 30 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 27 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలు

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలను టీజీపీఎస్సీ స్పష్టంగా వెల్లడించింది. స్టాటిస్టిక్స్‌ను ప్రధాన సబ్జెక్టుగా చదివి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉద్యోగాలకు అర్హులు. వయోపరిమితి విషయానికొస్తే, 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయసు కనీసం 18 ఏళ్లు నిండి, 44 ఏళ్లకు మించకూడదు.

అయితే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు వంటి రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. దరఖాస్తు రుసుముగా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1000 చెల్లించాల్సి ఉండగా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.500గా నిర్ణయించారు.

ఆకర్షణీయమైన వేతనం.. కీలకమైన బాధ్యతలు

ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతన స్కేలుతో పాటు సమాజంలో కీలక పాత్ర పోషించే అవకాశం లభిస్తుంది. కమిషన్ ప్రకటించిన ప్రకారం, ఉద్యోగంలో చేరిన వారికి నెలవారీ వేతనం రూ.36,750 నుంచి రూ.1,06,990 వరకు ఉంటుంది. ప్రభుత్వ పథకాల ప్రణాళిక, అమలులో ఈ పోస్టులది కీలక పాత్ర. మండల స్థాయిలో ప్రభుత్వానికి అవసరమైన గణాంకాలను సేకరించడం, వాటిని విశ్లేషించడం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదించడం వంటివి వీరి ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి.

పరీక్ష విధానం.. ముఖ్యమైన తేదీలు

ఈ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షను జనవరి నెలలో నిర్వహించేందుకు కమిషన్ సన్నాహాలు చేస్తోంది. పరీక్షకు వారం రోజుల ముందుగా అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 30న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ఆసక్తిగల అభ్యర్థులు చివరి తేదీ అయిన నవంబర్ 27 వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ సూచించింది. జోన్ల వారీగా ఖాళీలు, సిలబస్, పరీక్ష విధానం వంటి పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. ఏవైనా మార్పులు ఉంటే, వాటిని కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే వెల్లడిస్తుంది.

2047 నాటికి దేశ ఆర్థిక ప్రగతిలో రాష్ట్రానిదే కీలక పాత్ర

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ ంతో కలిసి ఆరోహణ దిశగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే బృహత్తర లక్ష్యంలో తెలంగాణ తనవంతు భాగస్వామ్యాన్ని పక్కాగా అందిస్తుందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ పాలెస్‌లో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్' సన్నాహక సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి, పారిశ్రామికవేత్తలు మరియు ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యంలో, తెలంగాణ ఒక్కటే 10 శాతం వాటాను (3 ట్రిలియన్ డాలర్లు) అందించాలనే ధ్యేయంతో కృషి చేస్తోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులకు అత్యంత సానుకూల వాతావరణాన్ని కల్పిస్తూ ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధికి కేంద్ర సహకారం కీలకమని, అందులో భాగంగానే ఇటీవల రెండు కొత్త విమానాశ్రయాలకు అనుమతులు మంజూరు చేసిందని సీఎం వివరించారు.

ఆర్ఆర్ఆర్‌తో పారిశ్రామిక విప్లవం

హైదరాబాద్ చుట్టూ ప్రాజెక్టుగా రానున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) రాష్ట్ర పారిశ్రామిక చిత్రపటాన్నే మార్చివేస్తుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణం హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల రూపురేఖలను మార్చి 'గేమ్ ఛేంజర్'గా మారుతుందన్నారు. దేశంలో మరియు హైదరాబాద్‌లో ఏరోస్పేస్ రంగానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బీజం వేశారని, అలాగే ఆర్థిక సంస్కరణలతో దేశ రూపురేఖలను మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ బిడ్డ కావడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు.

సమగ్ర వికాసానికి సమష్టి కృషి: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి దేశంలోని అన్ని రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని తెలంగాణ పెట్టుకున్న లక్ష్యాన్ని ఆయన అభినందించారు. దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తే ఈ లక్ష్య సాధన సులభమవుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో దేశమంతా కలిసికట్టుగా శ్రమించాలని సూచించారు.

పెట్టుబడులకు అనుకూల వేదిక తెలంగాణ: సుచిత్ర ఎల్లా తెలంగాణ నూతన రాష్ట్రమైనప్పటికీ పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందని భారత్ బయోటెక్ సీఎండీ సుచిత్ర ఎల్లా కొనియాడారు. ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిందని, ఇక్కడి జీనోమ్ వ్యాలీ నుంచే స్వదేశీ టీకా 'కోవాగ్జిన్' ఉత్పత్తి కావడం దేశానికే గర్వకారణమని చెప్పారు. ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని, డిసెంబర్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు....

రేవంత్ అహంకారంతోనే తెలంగాణలో కరువు..

సీఎం నిర్లక్ష్యం వల్ల గోదావరి నుంచి 750 టీఎంసీలు, కృష్ణా నుంచి 250 టీఎంసీల నీరు దిగువకు వెళ్లిపోయిందని, రేవంత్ రెడ్డి వదిలిన ఆ నీటినే చంద్రబాబు ఎత్తిపోసుకుని ఆంధ్రాను సస్యశ్యామలం చేశారని చెప్పారు. చంద్రబాబు నీటిని 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం వరకు తీసుకెళ్తే, రేవంత్ రెడ్డి కనీసం 70 కిలోమీటర్ల దూరం కూడా తీసుకెళ్లలేకపోయారని, దీనివల్లే 9 ఉమ్మడి జిల్లాల్లో పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో నీళ్లు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, రాజధాని హైదరాబాద్‌లో తాగునీటి కష్టాలు మొదలవుతుంటే సీఎం రేవంత్ రెడ్డికి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారంపైనే ధ్యాస ఉందని కేటీఆర్ ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి నీటిని వాడుకోవడాన్ని విస్మరించి, కనీసం డీపీఆర్ కూడా లేకుండా మూసీ సుందరీకరణకు టెండర్లు ఎలా పిలుస్తారని నిలదీశారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం కేవలం 17 నుంచి 20 శాతం మాత్రమే ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అవాస్తవాలు చెప్తున్నారని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో ఏకంగా రూ.1.50 లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణలో రేవంత్ రెడ్డి సరిహద్దులు దాటి చేస్తున్న ఈ అరాచకాలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఏమైనా తెలుస్తున్నాయా అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు...

నిమ్స్‌లో మూడు శాఖల ఏకకాల సోదాలు..!

నగరంలోని నిజామ్స్ వైద్య విజ్ఞాన సంస్థ నిమ్స్ ఆసుపత్రిలో గురువారం మూడు శాఖల అధికారులు ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అవినీతి నిరోధక శాఖ ఏసీబీ, ఆహార భద్రత విభాగం, ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఒకేసారి రంగంలోకి దిగడంతో ఆసుపత్రి వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది. సుమారు పది మంది ఏసీబీ అధికారుల బృందం ఆసుపత్రి పరిపాలనా విభాగంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. తనిఖీల అనంతరం పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆసుపత్రిలోని మెడికల్ స్టోర్స్, సర్జికల్ స్టోర్స్, క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించి కీలక స్థానాల్లో ఉన్న కొందరు అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో క్యాంటీన్ నుంచే రూ.50 లక్షల వరకు వెళ్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇంతకుముందు ఆసుపత్రిలోని ఒక ఉన్నతాధికారికి సంబంధించిన ప్రాంతాల్లో ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై తనిఖీలు జరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆసుపత్రిలో మరోసారి ఈ స్థాయిలో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు క్యాంటీన్‌లో నలుగురు ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నాణ్యత, వంటగది పరిశుభ్రత, నిల్వలు, ఆహార భద్రతా నిబంధనల అమలును పరిశీలించి, నమూనాలను సేకరించినట్లు సమాచారం. ఇదే సమయంలో సర్జికల్ స్టోర్‌లో నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల బృందం మందులు, వైద్య పరికరాల నిల్వలను, వాటి కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించింది. తనిఖీల్లో ఏమైనా అవకతవకలు బయటపడ్డాయా, ఏయే అంశాలను అధికారులు గుర్తించారనే వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది. ఈ పరిశీలన పూర్తయిన తర్వాతే తదుపరి చర్యలపై స్పష్టత వస్తుందని అధికారవర్గాలు తెలిపాయి...

బ్యాలెట్ పద్ధతిలో 4 రాష్ట్రాల ఎన్నికలు
ఎన్డీఏ హవా, కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..!

ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక రాష్ట్రాల్లో బ్యాలెట్ పత్రాల పద్ధతిలో జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరాశను మూటగట్టుకుంది. కర్ణాటక: అధికారంలో ఉన్న కర్ణాటకలో నాలుగు స్థానాలనూ ఎన్డీఏ కైవసం చేసుకుంది. బెంగళూరు టీచర్స్ నియోజకవర్గంలో జేడీఎస్ అభ్యర్థి ఏపీ రంగనాథ్, కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ పుట్టన్నపై విజయం సాధించారు. ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లో 11 స్థానాలకు ఎన్నికలు జరగగా, బీజేపీ ఐదు స్థానాల్లో విజయం సాధించింది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలోని టీచర్స్ స్థానంతో సహా సమాజ్‌వాదీ పార్టీ మూడు స్థానాలను దక్కించుకుంది. బిహార్ బిహార్‌లో ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ దర్భంగా టీచర్స్ స్థానంలో గెలిచి శాసనమండలిలో తొలిసారి ఖాతా తెరిచింది. పట్నా టీచర్స్ స్థానాన్ని ఆర్జేడీ గెలుచుకుంది. రాజకీయ ప్రకంపనలు: ఈ ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బ్యాలెట్ పత్రాలతో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని స్థానాలు గెలిచిందో ఊహించాలని వ్యాఖ్యానించారు. మరోవైపు ఓటమి అనంతరం కూడా కాంగ్రెస్ పార్టీ మళ్లీ బ్యాలెట్ పత్రాల పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం గమనార్హం..

ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులతో కలిసి ఆయన నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ, బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.8 వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని ఆయన తెలిపారు. నిధులు విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, కోర్సులు పూర్తి చేసినవారికి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వేలాది మంది ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బహుజన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకూడదని ఆయన హితవు పలికారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని ఆర్. కృష్ణయ్య కోరారు. ఇప్పటికే పలుమార్లు ఆందోళనలు, ర్యాలీలు చేపట్టినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు...

నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం...!

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యేల గెలుపు కోసం తీవ్ర కృషి చేశారు. కార్యకర్తల రెక్కల కష్టంతో 2023 డిసెంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా, కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు భర్తీ చేయకపోవడంతో... అవి అందని ద్రాక్షగా మారాయని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగకు రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు ప్రకటించినప్పటికీ అది నెరవేరలేదు. కొన్ని సామాజిక కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించిన ప్రభుత్వం, అందులో డైరెక్టర్లను నియమించలేదు. డైరెక్టర్లను నియమిస్తే వేల మంది కార్యకర్తలకు పదవులు లభించేవని పేర్కొంటున్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు మూడేళ్లుగా ననూతూనే ఉంది. చైర్మన్, కార్యవర్గం అతీగతీ లేదని, అలాగే వెలమ, పెరుక, యాదవ, వైశ్య, మున్నూరు కాపు, పద్మశాలి తదితర 30 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన ప్రభుత్వం,కార్యవర్గాన్ని ప్రకటించక పోవడంతో కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఎంతగానో కష్టపడ్డారు. వారికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మీడియా అకాడమీలో చైర్మన్ మినహా ఒక్క జర్నలిస్టుకు పాలకమండలి పదవి దక్కలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సార్లు తెలంగాణ మీడియా అకాడమీకి చైర్మన్ ను నియమించింది కానీ ఒక్క పాలకవర్గ సభ్యుడి నియామకం చేయకపోవడం శోచనీయమని వారు పేర్కొంటున్నారు. దేవాలయాలు, మార్కెట్ కమిటీలు వంటి వాటికి కూడా కొన్ని చోట్ల మూడేళ్లు అవుతున్నా కార్యవర్గాలను నియమించలేకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారు. అంతే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కమిటీలు వేయాల్సి ఉన్న వాటిపై శ్రద్ధ పెట్టకపోవడంతో నాయకులు అసంతృప్తిలో ఉన్నారు. దసరాకు అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడి ప్రకటనతో కార్యకర్తలు, నాయకులు ఎంతో ఆశతో ఎదురుచూశారు. అవి ఆశగానే మిగిలిపోయాయని వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీపావళి వరకు రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని, ఈ విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను అలర్ట్ చేసి ప్రకటించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

కాలం తెచ్చిన కరువు కాదు... కాంగ్రెస్ తెచ్చిన కరువు

- బోయినపల్లి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య డిమాండ్

రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక. అక్టోబర్ 29 :



జిల్లాలో బోయినపల్లి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, వర్షాభావంతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ బోయినపల్లి మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి, తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బోయినపల్లి మండలాన్ని జాబితాలో చేర్చకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బోయినపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలకు సరిపడా వర్షాలు కురవకపోవడంతో పంటల ఎదుగుదల దెబ్బతిని, పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోతోందని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులు ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కరువు మండలాల ప్రకటనలో రాజకీయాలకు తావివ్వకుండా, క్షేత్రస్థాయిలో వర్షపాతం, పంటల పరిస్థితి, సాగునీటి లభ్యత, పంట నష్టాలను సమగ్రంగా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి మండలాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. బోయినపల్లి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని కోరారు. చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండల రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కూడా కొనసాగుతున్నప్పటికీ, చొప్పదండి నియోజకవర్గంలోని మండలాల రైతుల కరువు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేయాలని సూచించారు. రైతులు పంటలు వేయాలా వద్దా అనే ఆందోళనలో ఉండే పరిస్థితి రావడం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు .రైతులకు భరోసా ఇవ్వాల్సిన సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదు. కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. బోయినపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు తక్షణ న్యాయం చేయాలి. లేనిపక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని కత్తెరపాక కొండయ్య హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య సర్పంచులు అనుముల భాస్కర్ నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచుల పోరం రాష్ట్ర అధ్యధుకుడు అక్కనేపల్లి కర్ణాకర్ మాజీ సర్పంచులు చిందం రమేష్, రాజు,ముద్దం రవి. కవ్వంపెల్లీ రాములు కొంకటి శేఖర్, బత్తిని కమల్ గౌడ్, కన్నం సాగర్, బోయినీ రాజు,నాగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర పూర్ణ చందు,బొజ్జ ప్రభాకర్ ,ఏడాపెల్లి తిరుపతి మల్లరపు చెందు,పెగ్గర్ల శేఖర్ , దూస మధు,గంద్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ

-జిల్లాలోని 07 ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు.

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించి, వారి ప్రాణాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. జిల్లా పరిదిలో మొత్తం 07 ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అర్హత నిబంధనలకు అనుగుణంగా రూ.1.5 లక్షల వరకు గరిష్ఠంగా ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించడం అత్యంత కీలకమని ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి, అత్యవసర వైద్య చికిత్స అందేలా సహకరించాలని ప్రజలకు సూచించారు. ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని, ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

బీజేపీ ఆధ్వర్యంలో చలో కరీంనగర్ - సన్నాహక సమావేశం

వేములవాడ, అక్టోబర్, 29, తెలంగాణ పత్రిక.





స్థానిక పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన బీజేపీ పట్టణ సమావేశం ఘనంగా జరిగింది. నవంబర్ 5వ తేదీ గురువారం కరీంనగర్ లో బండి సంజయ్ ఆధ్వర్యంలో జరగనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగే మహా పాదయాత్రకు ప్రతి ఒక్క కార్యకర్త, అభిమాని తరలిరావాలని కోరారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ..దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా విద్రోహ శక్తులు చేస్తున్న ఆగడాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా 5వ తారీఖున కరీంనగర్ లో జరిగే కార్యక్రమానికి యువకులు పెద్ద ఎత్తున నరేంద్ర మోదీ గారికి మద్దతుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నూతన పదవుల్లో ఎన్నికైన వారికి సత్కారం. ఈ కార్యక్రమంలో నూతనంగా జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చిట్యాల రాజును, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నేరెళ్ల సాయికుమార్ ను, పట్టణ ఎండోమెంట్ కమిటీ కన్వీనర్ గా ఎన్నికైన రేణికింద అశోక్, కో-కన్వీనర్ బిల్లా కృష్ణలను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు. రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి, నాయకులు రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ కొండ్లీపు ముత్యం,నాయకులు రేగుల శ్రీకాంత్, వాసం మల్లేశం యాదవ్, రేగుల రాజకుమార్, వివేక్ రెడ్డి, ఎడ్ల కమలాకర్, కటకం శ్రీనివాస్, చిక్కుడు మల్లేశం, చేపూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మేఘ్యతండ--గంగ్లీ తండ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

-రూ. 1.84 కోట్ల ట్రైబల్ ఫండ్‌తో రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

సూర్యాపేట, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):





సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని మేఘ్య తండ నుంచి గంగ్లీ తండ వరకు రూ. 1 కోటి 84 లక్షల ట్రైబల్ ఫండ్‌తో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. మేఘ్య తండ గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నాణ్యమైన రహదారుల నిర్మాణంతో ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మేఘ్యతండ--గంగ్లీ తండ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు తండాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, ఇతర గ్రామీణ ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రూ. 1.84 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి నిర్మాణం పూర్తయితే మేఘ్యతండ, గంగ్లీ తండ ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తగ్గి, మెరుగైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

బూర్గుల్ గ్రామంలో మిషన్ భగీరథ పనుల మరమ్మతులు

జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29




మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైన్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ జీవన్ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు. గ్రామంలో నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత పనులను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ జీవన్ తెలిపారు. నీటి సరఫరా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు.

తుఫాను వల్ల నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి

-పంట నష్టంపై సమగ్ర నివేదిక తెప్పించి పరిహారం అందించాలి

కోదాడ, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):



అక్టోబర్ 27, 28 తేదీల్లో కురిసిన వర్షాలు, తుఫాను ప్రభావంతో కోదాడ నియోజకవర్గంలోని పలు మండలాల గ్రామాల్లో కోత దశలో ఉన్న వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరిగి, వర్షపు నీటికి తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. చేతికందే సమయంలో పంట దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయించి నివేదిక తెప్పించాలని కలెక్టర్‌ను కోరారు. నష్ట వివరాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, విపత్తు నిర్వహణ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోదాడ నియోజకవర్గంలో కోత దశలో ఉన్న వరి పొలాలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిన నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి పంట నష్టాన్ని నమోదు చేయాలని, రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని వంగవీటి శ్రీనివాసరావు కోరారు.

సూర్యాపేట 35వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

సూర్యాపేట, అక్టోబర్ 29 , తెలంగాణ పత్రిక :






సూర్యాపేట పట్టణంలోని 35వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సీసీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు.

భూ సర్వేపై ఆర్డీవో సమీక్ష శివాయపల్లిలో పట్టాదారులతో గ్రామసభ

పెద్దశంకరంపేట, మెదక్ జిల్లా తెలంగాణ పత్రిక తేదీ 29/10/2026.



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమంలో భాగంగా పెద్దశంకరంపేట మండలం శివాయపల్లి గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి కే. రమాదేవి, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. కిషన్ గ్రామసభకు హాజరయ్యారు. భూ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న ప్రక్రియపై పట్టాదారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీ. నారాయణ, డివిజనల్ సర్వేయర్ అజీమ్, మండల గిర్దావర్ ఎన్. నాగరాజు, మండల సర్వేయర్ నాగరాణి పాల్గొన్నారు. శివాయపల్లి గ్రామ పరిధిలోని పట్టాదారులు గ్రామసభకు హాజరయ్యారు. ప్రభుత్వ భూ సర్వే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

మూడు రోజుల పాటు వరి కోతలు వాయిదా వేసుకోండి

-ఆర్నాబ్ తుఫాన్‌తో భారీ వర్షాల సూచన.. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సూర్యాపేట, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక :



ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు మూడు రోజుల పాటు వరి కోతలను వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. వరి కోతలు పూర్తిచేసిన రైతులు ధాన్యం వర్షానికి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం తడిస్తే తేమ శాతం పెరిగి నాణ్యత దెబ్బతినడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకు కోతలు చేపట్టకుండా వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలని, టార్పాలిన్లు, ఇతర కవర్లతో పూర్తిగా కప్పి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పంటలను వర్షాల నుంచి కాపాడుకునేందుకు అవసరమైన సూచనలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా సమాచారం అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి పంట నష్టాన్ని నివారించుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.

భూ పునఃసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

-భూ భారతి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలి

సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష


పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)



భూ పునఃసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాల యంలోని రికార్డులను, భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ పునఃసర్వే మొదటి విడతలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.భూ భారతి కింద అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గడువు దాటిన దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులను సక్రమంగా నిర్వహిం చాలని తెలిపారు.ఈ పర్యటనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, సుల్తానాబాద్ తహసీల్దార్ బషిరుద్దిన్, తదితరులు ,పాల్గొన్నారు.

ప్రజాదరణ లేకే కాంగ్రెస్ ఆందోళనలు

-సునీల్ రావు



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీకి ప్రజాదారణ ఈ రాష్ట్రంలో ఈ జిల్లాలో కరవవడంతోనే ఎస్ఐఆర్ పేరుతో ఆందోళనలు చేస్తుందని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి వై సునీల్ రావు కరీంనగర్లో విమర్ విమర్శించారు ఇటీవల ఎన్నికల్లో 28 ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ కేవలం ఒక్క స్థానంలో గెలిచిందని ఓడిన ప్రతిసారి ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీకి సరికాదన్నారు కేరళలో గెలిచినప్పుడు ఎస్ ఐ ఆర్ గుర్తుకు రాలేదా అని కాంగ్రెస్ను ప్రశ్నించారు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో నివాస ప్రాంతంలో అల్యూమినియం వ్యర్థాల కరిగింపు...

కాలుష్య భయం, ఆరోగ్య ప్రమాదాలు, అనుమతులపై అధికారుల మౌనం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29:

నివాస ప్రాంతాల మధ్య పారిశ్రామిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న ఆందోళనలు తీవ్రమవుతు న్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్‌పల్లిలో అల్యూమినియం స్క్రాప్, వ్యర్థ పదార్థాలను తీసుకొచ్చి కరిగించి ప్రాసెస్ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రేకులతో నిర్మించిన షెడ్ల లో సాగుతున్న ఈ కార్యకలాపాలకు కాలుష్య నియం త్రణ మండలి (ఏ+భూజదీ) అనుమతులు ఉన్నాయా? నివాస ప్రాంతంలో ఇలాంటి యూనిట్లను ఎలా అనుమతిస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఈ కాలుష్యం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రమాదాలు వస్తాయి..?

అల్యూమినియం స్క్రాప్‌ను ఫర్నేస్‌లో కరిగించే ప్రక్రియలో ధూళి, పొగ, విషవాయువులు, హెవీ మెటల్స్ (లీడ్, కాడ్మియం, ఆర్సెనిక్ వంటివి), డయాక్సిన్లు, ఫ్యూరాన్లు వెలువడతాయి. ఇవి గాలిలో కలిసి సమీప నివాసులకు, కార్మికులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలిగించే ప్రమాదం ఉంది.

ప్రధానంగా ఈ కాలుష్యం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు

- శ్వాసకోశ సమస్యలు: ఆస్తమా, బ్రాంకైటిస్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (జ్వూాణ), దగ్గు, శ్వాస ఇబ్బంది.
- కళ్లు, చర్మ సమస్యలు: కళ్లు మంట, చర్మం దురద, అలెర్జీలు, చర్మ వ్యాధులు.
- నాడీ వ్యవస్థ, మెదడు ప్రభావాలు: హెవీ మెటల్స్ దీర్ఘకాలం శరీరంలో పేరుకుపోతే నాడీ సంబంధిత సమస్యలు, మెమరీ లోపం, పిల్లల్లో అభివృద్ధి లోపాలు.
- క్యాన్సర్ ప్రమాదం: డయాక్సిన్లు, కొన్ని హెవీ





మెటల్స్ దీర్ఘకాల బహిర్గతం వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది.

- హృదయ, ఇతర సమస్యలు: గాలి కాలుష్యం వల్ల హృదయ సంబంధిత వ్యాధులు, రక్తపోటు సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది.
- పిల్లలు, వృద్ధులు, గర్భిణులు: వీరు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. పిల్లల్లో ఊపిరితిత్తుల అభివృద్ధి లోపం, గర్భిణుల్లో గర్భసంబంధ సమస్యలు రావచ్చు సమీపంలో ఉన్న చెరువులోకి ఈ వ్యర్థాలు వ్యర్థాలు చేరి నీటి కాలుష్యం కూడా జరిగే అవకాశం ఉంది. ఇది తాగునీటి ద్వారా అదనపు ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది.

అనుమతులు, నిబంధనలు ఏం చెబుతున్నాయి?

తెలంగాణ ప్రభుత్వ మా-ఖూూూా, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం లోహాల ద్వితీయ ప్రాసెసింగ్, రీసైక్లింగ్, ఫర్నేస్‌లో కరిగించడం, కాస్టింగ్ వంటి కార్యకలాపాలు లి=వఽ జఘ్‌వస్తృశీతీఎలి కిందకు వస్తాయి. వీటికి Consent for Establishment (CFE), Consent for Operation (CFO) తప్పనిసరి. బొగ్గు లేదా ద్రవ ఇంధనాలు వాడి లోహాలను కరిగించే యూనిట్లకు కఠినమైన కాలుష్య నియంత్రణ పరికరాలు అవసరం. నివాస ప్రాంతంలో ఇలాంటి యూనిట్లు ఉండటం జోనింగ్ నిబంధనలు, భూమి వినియోగ మార్పు అనుమతులు, పర్యావరణ ప్రమాణాలకు విరుద్ధం కావచ్చు.

అధికారులు ఏం చేయాలి?

బహదూర్‌పల్లిలోని ఈ యూనిట్లకు ఏ+భూజదీ అనుమతులు ఉన్నాయా? అవి ఏ వర్గం కింద ఇచ్చారు? కేవలం స్క్రాప్ నిల్వ మాత్రమేనా లేక కరిగింపు, రసాయన శుద్ధి కూడా జరుగుతోందా? అనేది స్పష్టం కావాలి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి

- అనుమతి పత్రాలు
- ఉత్పత్తి ప్రక్రియ
- పొగ, ధూళి నియంత్రణ వ్యవస్థలు
- వ్యర్థాల నిల్వ, తరలింపు
- సమీప జలవనరులపై ప్రభావం

ఈ అంశాలను పరిశీలించాలి. ఉల్లంఘనలు నిర్ధారణైతే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా TGPCB వెబ్‌సైట్ (tgpcb.cgg.gov.in) ద్వారా ఫొటోలు, చిరునామాతో ఫిర్యాదు చేయవచ్చు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, సురక్షిత నివాస వాతావరణం అందించడం అధికారుల బాధ్యత. హదూర్‌పల్లిలోని ఈ యూనిట్ల అనుమతులు, కాలుష్య నియంత్రణ చర్యలు, భూమి వినియోగ చట్టబద్ధతపై సంబంధిత శాఖలు తక్షణం స్పష్టత ఇవ్వాలి. ఆరోగ్య ప్రమాదా లను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరం.

అభివృద్ధి ప్రస్థానానికి రీల్స్ రూపంలో ప్రచారం

-బెదురు తిరుపతికి హరీశ్ రావు పురస్కారం

-సోషల్ మీడియాలో సిద్ధిపేట అభివృద్ధి వీడియోలకు విశేష స్పందన

-ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో ప్రత్యేక గుర్తింపు

సంగుసూరు, అక్టోబరు 29(తెలంగాణ పత్రిక):



సోషల్ మీడియాను వేదికగా చేసుకుని సిద్ధిపేట జిల్లా అభివృద్ధిని వినూత్న రీతిలో ప్రజలకు చేరువ చేస్తున్న సిద్ధన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి గుర్తింపు పొందారు. సిద్ధిపేట జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన రూపొందించిన రీల్స్, వీడియోలను గుర్తించిన ఎమ్మెల్యే హరీశ్ రావు ఆయ నను అభినందించి పురస్కారం అందజేశారు.

రీల్స్‌తో అభివృద్ధి ప్రస్థానానికి ప్రచారం

సిద్ధిపేట జిల్లా ఏర్పడిన తర్వాత చోటుచేసుకున్న అభివృద్ధి కార్యక్రమాలను బెదురు తిరుపతి తనదైన శైలిలో ప్రజలకు పరిచయం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివిధ అంశాలుగా విభజించి రీల్స్ రూపొందించారు. వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రచురిం చారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వీడియో లను రూపొందించడం ఆయన ప్రత్యేకత. అభివృద్ధి పనులను దృశ్యరూపంలో చూపిస్తూ సామాజిక మాధ్య మాల్లో పంచుకున్నారు. ఈ వీడియోలు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. పలు రీల్స్ వైరల్‌గా మారాయి. దీంతో ఆయనకు సోషల్ మీడియాలో మంచి గుర్తింపు లభించింది.

మూడు వేదికల్లో ప్రత్యేక గుర్తింపు

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో బెదురు తిరుపతి చురుకుగా వ్యవహరిస్తున్నారు. ఫేస్‌బుక్‌లో ఆయన పెట్టిన పోస్టులకు, యూట్యూబ్‌లో ప్రచురి ంచిన వీడియోలకు మంచి స్పందన లభించింది. స్థానిక అభివృద్ధి అంశాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రత్యేకత చాటుకు న్నారు. సాధారణ ప్రజలకు కూడా సోషల్ మీడియా ద్వారా తమ ఆలోచనలను విస్తృతంగా పంచుకునే అవకాశం ఉందని ఆయన నిరూపిస్తున్నారు. యువ తలో సామాజిక మాధ్యమాల వినియోగం పెరుగు తున్న నేపథ్యంలో రీల్స్, వీడియోల ద్వారా ప్రజలను ఆకట్టుకుంటున్నారు.

యువతకు స్ఫూర్తిగా సోషల్ మీడియా ప్రయాణం

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా బెదురు తిరుపతి యువతపై ప్రభావం చూపుతున్నారు. స్థానిక అంశా లను సృజనాత్మకంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. సిద్ధిపేట జిల్లా పదేళ్ల ప్రస్థానాన్ని తన వీడియోల ద్వారా పరిచయం చేయడం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ కృషిని గుర్తిం చిన హరీశ్ రావు ఆయనను అభినందించి పురస్కారం అందజేశారు. సిద్ధన్నపేట గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధికి జిల్లా స్థాయిలో గుర్తింపు లభించడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది.


డిజిటల్ మాధ్యమాలతో ప్రజలకు చేరువ


ప్రస్తుతం సోషల్ మీడియా సమాచారం చేరవే యడానికి శక్తివంతమైన సాధనంగా మారింది. ఫొటోలు, చిన్న వీడియోలు, రీల్స్ ద్వారా స్థానిక అంశాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ బెదురు తిరుపతి తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. సిద్ధిపేట జిల్లా అభివృద్ధి అంశాలను డిజిటల్ మాధ్యమాల ద్వారా విస్తృతంగా పరిచయం చేస్తూ సోషల్ మీడియాలో గుర్తింపు పొందడం విశేషం. ఆయనకు లభించిన పురస్కారం మరింత ఉత్సాహంతో ప్రజలకు చేరువయ్యే కంటెంట్ రూపొందించేందుకు ప్రోత్సాహా న్నిస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ప్రజా సేవలో నిజాయితీ పారదర్శకత ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యత

-జగిత్యాల కలెక్టరేట్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమం

జగిత్యాల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):





విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరిం చుకొని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మం దిర ంలో అవగాహన సమావేశం సమగ్రత ప్రతి జ్ఞ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ప్రసూనాంబ అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో నిజా యితీ పారదర్శకత జవాబు దారీతనం ప్రాధా న్యతను వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజలకు నిబం ధనాల మేరకు సకాలంలో సేవలందిం చాలని విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరి ంచాలని సూచించారు. ప్రజల విశ్వా సాన్ని నిల బెట్టేలా ప్రతి అధికారి ఉద్యోగి బాధ్యతతో పని చేయాలని పేర్కొన్నారు. అవినీతి నివారణ కేవ లం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని అధికారు లు ఉద్యోగులు ప్రజల సమష్టి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని వివరించారు. కార్యాలయాల్లో పారదర్శక విధానాలను పాటించడం ప్రజలకు అవస రమైన సమాచారాన్ని స్పష్టంగా అందిం చడం దరఖా స్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండ పరి ష్కరించడం ద్వారా మెరుగైన పాలన అందించవచ్చని తెలిపారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ మహేందర్ రెడ్డి సీఐ ప్రే మ్ అవినీతి నిరోధక ఉద్యోగుల నైతిక బాధ్యతలు విధుల నిర్వహణలో పాటించాల్సిన విలు వలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభా లకు తావివ్వకుండా చట్టానికి లోబడి విధులు నిర్వర్తి ంచాలని సూచించారు. అనంతరం అధికారులు ఉద్యోగులు సిబ్బంది సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. నిజా యితీతో విధులు నిర్వహిస్తూ అవినీతిని నిరోధిం చేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

గతంలో ఉత్తర్వులు వెలువడినా అమలు కాని వైనం

-నంగునూరు సీహెచ్‌సీని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి

-వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి వినతి

నంగునూరు, అక్టోబరు 29(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) సామర్థ్యాన్ని ప్రస్తుతమున్న 30 పడకల నుంచి 50 పడకలకు పెంచాలని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఆసుపత్రి స్థాయిని పెంచి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మంత్రికి వినతిపత్రం అందించారు.

గతంలోనే 50 పడకల ఆసుపత్రికి ఉత్తర్వులు

నంగునూరు మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గతంలోనే నంగునూరు సీహెచ్‌సీని 30 పడకల నుంచి 50 పడకల ఆసుపత్రిగా పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు దేవులపల్లి యాదగిరి తన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదర రాజనర్సింహ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నంగునూరు సీహెచ్‌సీ సామర్థ్యాన్ని 50 పడకలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు గుర్తుచేశారు. ఇందుకు అనుగుణంగా ఆసుపత్రి భవన నిర్మాణం కోసం రూ.8.76 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ప్రకటనలకే పరిమితం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన మొదటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిరోజే ఈ ఆస్పత్రి స్థాయిని పెంచుతామని ఘనంగా ప్రకటించిందన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తన ప్రకటనను అమలు చేయక పోగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని చెప్పారు. ఉత్తర్వుల ప్రకారం ఆస్పత్రి స్థాయిని పెంచక పోగా, మొదటి రోజు ఆర్భాటంగా చేసిన ప్రకటనను కూడా అమలు చేయక పోవడంతో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదన్నారు.

భవన నిర్మాణం పూర్తయినా.. 30 పడకలకే పరిమితం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మజూరు చేసిన నిధులతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టి పూర్తి చేశారని తెలిపారు. ఆసుపత్రి మాత్రం ఇప్పటికీ 30 పడకల సామర్థ్యంతోనే కొనసాగుతోందని యాదగిరి పేర్కొన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణం 50 పడకలకు అనుగుణంగా జరిగిందని చెప్పారు. అవసరమైన వైద్య సిబ్బంది, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య చికిత్సల కోసం ఈ ఆసుపత్రిపై ఆధార పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర వైద్యం, గర్భిణులకు ప్రసూతి సేవలు, చిన్నపిల్లల వైద్యం, ప్రమాదాల్లో గాయపడిన వారికి చికిత్స, ఇతర అనారోగ్య సమస్యల పరిష్కారానికి స్థానికంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పడకల సంఖ్య పెరిగితే ఎక్కువ మంది రోగులకు ఒకేసారి వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని, మెరుగైన చికిత్స కోసం సిద్ధిపేటతో పాటు ఇతర పట్టణాల్లోని ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం కొంతవరకు తగ్గుతుందని తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల పేద, మధ్యతరగతి ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతో పాటు సకాలంలో వైద్యం పొందేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు.



మంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

గతంలోనే 50 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచేందుకు ఉత్తర్వులు జారీ కావడం, భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం, భవన నిర్మాణం పూర్తికావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని దేవులపల్లి యాదగిరి కోరారు. ఆసుపత్రిని 50 పడకల సామర్థ్యంతో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన పరిపాలనా అనుమతులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది నియామకాలు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని నంగునూరు సీహెచ్‌సీని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ చర్యతో నంగునూరు మండల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

అశ్వారావుపేట ప్రాంతంలో నూతన సబ్‌స్టేషన్లు, కార్యాలయ భవనాల నిర్మాణంపై సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలి భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసి, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలోని అశ్వారావుపేట ప్రాంతంలో పర్యటించిన ఆయన, పలు విద్యుత్ సబ్ స్టేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా విస్తరణ, నూతన కార్యాలయ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, సర్వే, టెండర్ ప్రక్రియలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయా పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కొనసాగుతున్న పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

అశ్వారావుపేట–2 పరిధిలోని నందమూరి కాలనీలో



నిర్మిస్తున్న 220/132 , 33/11 కేవీ నూతన సబ్‌స్టేషన్ పనులను సీఎండీ పరిశీలించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానిక విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచాలని తెలిపారు. అశ్వారావుపేటలోని 220/132 కేవీ సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరా వ్యవస్థ పటిష్టతకు మౌలిక సదుపాయాల పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని ఆదనపు 33 కెవి సామర్థ్య సరఫరా కొనసాగింపు పనుల పై దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా 33/11 కేవీ నారాయణపురం సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. నూతన డివిజన్ కార్యాలయ భవన నిర్మాణానికి చర్యలు అశ్వారావుపేటలో సుమారు 17 గుంటల విస్తీర్ణంలో ప్రతిపాదించిన నూతన డివిజన్ కార్యాలయ భవన స్థలాన్ని సీఎండీ పరిశీలించారు. కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఆసుపాక నుంచి 33 కేవీ విద్యుత్ సరఫరా పనుల పరిశీలన

ఆసుపాక 400/220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి 33 కేవీ విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులపై కూడా



సీఎండీ సమీక్షించారు. ఈ పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి, సంబంధిత సాంకేతిక అంశాలను పరిశీలిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చేపట్టిన అన్ని పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

అభివృద్ధి పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలి

సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులన్నింటినీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సీఎండీ సూచించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో భేటీ ఈ పర్యటన సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో సీఎండీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రాంతంలో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, కార్యాలయ భవనాల నిర్మాణం, విద్యుత్ సరఫరా మెరుగుదలకు సంబంధించిన అంశాలపై పరస్పరం చర్చించారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవడం, సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని సీఎండీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎల్ నినో ప్రభావంతో రైతులు అంతర పంటలు మాత్రమే వేయాలి

-వ్యవసాయ శాఖ అధికారిణి వెన్నిలా రైతులకు సూచన

జగిత్యాల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల అర్బన్ మండల్ వ్యవసాయ శాఖ అధికారిణి వెన్నిలా ఆధ్వర్యంలో "కేతు భాచావో అభియాన్" కార్యక్రమంలో భాగంగా ధరూర్ గ్రామ పంచాయతీలో రైతులకు అవగాహన కల్పించారు. వరి కోతల ఆనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి ఆరోగ్యమే చెడిపోవడమే కాకుండ వాతావరణ కాలుష్యం భూమిలోని సూక్ష్మ పోషకాలు సూక్ష్మ జీవులు నశించకుండ ఉండడానికి పశువుల పశుగ్రాసానికి కూడ ఉపయోగపడుతుందని తెలిపారు. భూమి సారం తగ్గకుండ కాపడవలసిన బాధ్యత రైతులపై ఉందని ఏల్ నినో ప్రభావంతో రాబోయే యాసంగి మాసంలో వరికి బదులుగా అంతర పంటలు పెసర కొయ్యమక్క నువ్వులు కూరగాయలతో కూడిన పంటలు మాత్రమే వెయ్యాలని రైతులకు సూచిస్తూ నీటి వనరులను వృధా చేయకుండ కాపడవలసిన బాధ్యత రైతులకు ఉందని ఏఓ వెన్నిలా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం సురేందర్ ఉప సర్పంచ్ బాలె శ్రీను ఏఈ స్రవంతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా నుండి తాంత జాతీయస్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపిక



కరీంనగర్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

ఇటీవల హైదరాబాద్ లో షేక్‌పేట్ ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో కరీంనగర్ జిల్లాకు సంబంధించిన విద్యార్థులు ఎస్ రోహిత్ రెడ్డి ట్రినిటీ స్కూల్ మరియు బి నందిని శ్రీ పటేల్ ఎక్స్లెంట్ స్కూల్ నుండి ఈనెల 30వ తేదీ నుండి నవంబర్01 వరకు ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయికి ఎంపిక అయ్యారు అని జిల్లా ఎస్జట సెక్రెటరీ ఎల్ బన్సీలాల్ తెలిపారు. వీరిద్దరిని జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ యూత్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తాంత ప్రెసిడెంట్ మద్దెల వికాస్ కుమార్, జిల్లా యోగ సెక్రెటరీ గుంటి రామకృష్ణ, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కె. అనూప్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ కట్టా అశోక్ మరియు కోచులు ఆంజనేయులు,రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కోదాడ డీఎస్పీ

-గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

-మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

సూర్యాపేట , అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక :



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పోలీస్ స్టేషన్‌ను కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను తనిఖీ చేసి, కేసుల పురోగతి, పోలీ సుల పనితీరు, శాంతిభద్రతల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నమోదైన కేసుల సంఖ్య పెరిగిందా, తగ్గిందా అనే అంశాలను పరిశీలించారు. కేసుల సంఖ్య పెరిగినట్లయితే అందుకు గల కారణాలను విశ్లేషించి, నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో గంజాయి, మాదకద్రవ్యాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సిమెంట్ పరిశ్రమల్లో పనిచేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న కార్మికుల కదలికలపై కూడా నిఘా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

మహిళల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

మహిళలు తమ సమస్యలను పోలీసులకు తెలియజేసేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. ఇందులో భాగంగా మహిళల సమస్యల పరిష్కారానికి మహిళా కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గృహహింసకు గురవుతున్న మహిళలకు తగిన సహాయం అందిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ, నేరాల నియంత్రణకు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



ముధోల్:29అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని చించాల గ్రామంలో గురువారం విబీజిరామ్ జీ పథకం కింద రూ.10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి సర్పంచ్ దొడ్డికింది సర్వేశ్,ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ లు భూమి పూజను చేశారు. మహిళ సంఘ భవనాలతో మహిళలు ఒకచోట సమావేశమై తమ సమస్యలను చర్చించుకో వడంతో పాటు, స్వయం ఉపాధి,పొదుపు సంఘా ల, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీంతో సర్పంచ్ ను శాలుతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏంపీడీవో లవ కుమార్, ఏపీవో శిరీష,ఏపీఎం గురు చరణ్, సీసీ జ్యోతి,మాజీ సర్పంచ్ సత్య నారాయణ,నాయకులు కన్నోల్ల రవి, వార్డు సభ్యులు,మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పొంగులేటికి రిలేటెడ్ జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

గురువారం కొత్తగూడెంలో జరిగిన ఓ వివాహ మహోత్సవ కార్యక్రమం తో పాటు విద్యానగర్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంప్ ఆఫీస్ కి వచ్చి పార్టీ శ్రేణులు తోపాటు కార్యకర్తలను కలుసుకొని వివిధ ప్రజా సమస్యలను తెలుసుకొని వారితో పాటే ఉన్న వివిధ శాఖల అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రిలేటెడ్ బర్త్ డే శుభాకాంక్షలు ను నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తోపాటు కొత్తగూడెం డి.ఎస్.పి ఆదినారాయణ తో పాటు పలువురు సిఐలు, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు మంత్రికి సాల్వలతో సత్కరించి పూల మొక్కలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల పట్టణ నాయకులు, కార్పొరేటర్లు– సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.ం

మాడుగులను కరవు మండలం గా ప్రకటించాలి

వార్డు సభ్యులు నేనావత్ శ్రీనివాస్ నాయక్

కల్వకుర్తి అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



మాడుగుల మండలాన్ని తక్షణమే కరువు మండలం గా ప్రకటించాలని కుంభ్యాతండా గ్రామపంచాయతీ ఒకటో వార్డు సభ్యులు నేనావత్ శీను నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి రైతులు త్రీవంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు వెంటనే కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.

వింధ్యా వ్యాలీ బాలికలకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన

కరీంనగర్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం. జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యా వ్యాలీ ఉన్నత పాఠశాల బాలికలకు గురువారం రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు పాల్గొని రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండడంతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ చూపడం ఎం తో ముఖ్యమని సూచించారు. పాఠశాలలో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న బాలికలకు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు క్యాన్సర్ వైద్యులు డాక్టర్ అరుణ్ కటారి, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చల్లూరి విజయకుమార్, కోశాధికారి డాక్టర్ ఆడేపు మానస, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ గీతారెడ్డి పాల్గొని విద్యార్థులకు రొమ్ము క్యాన్సర్ కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, ప్రాథమిక లక్షణాలు, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శరీరంలో అసాధారణ మార్పులు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులకు తెలియజేసి వైద్యుల సలహా తీసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యల గురించి బహిరంగంగా మాట్లాడడానికి సంకోచించకూడదని, వ్యాధులపై ఉన్న అపోహలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నతనం నుంచి ఆరోగ్యమైన అలవాట్లు అలవర్చుకొని బాలికలు తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉంటూ కుటుంబ సభ్యులకు సైతం ఆరోగ్య అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్పర్సన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు ప్రారంభించగా, ఎండి రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం అలాగే ప్రతిమ వైద్య కళాశాల మేడికోలు పలువురు పాల్గొన్నారు

భూమి బతికితేనే వ్యవసాయం.. భూసార రక్షణపై రైతులకు పిలుపు!"

-భూసారమే రైతుకు బంగారు భవితకు పునాది!
-నేలను కాపాడుకుంటేనే పంటలకు భరోసా
-నంగునూరు రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్'తో రైతులకు అవగాహన

నంగునూరు, అక్టోబరు 29(తెలంగాణ పత్రిక):

నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే పంటలకు మంచి దిగుబడులు వస్తాయి. ఎరువుల వాడకంలో విచక్షణ, నీటి పొదుపు, పంటల మార్పిడితో సాగు ఖర్చులు తగ్గుతాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకోవాలంటే శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం 'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా రైతులకు భూసార పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నేల పరీక్షలతోనే ఎరువుల వినియోగం

రైతులు ముందుగా తమ పొలాల్లోని మట్టిని పరీక్ష చేయించాలని సూచించారు. మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా నేల ఆరోగ్య పత్రంలో సూచించిన మోతాదులోనే ఎరువులు వాడాలి. రసాయన ఎరువులను ఇష్టానుసారంగా వినియోగించకూడదు. సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలి. దీనివల్ల భూసారం దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని వివరించారు.

పంటల మార్పిడితో నేల సారం పెంపు

ఒకే పంటను పదేపదే సాగు చేయకుండా పంటల మార్పిడిని అనుసరించాలని సూచించారు. పప్పుధాన్యాలు, నూనెగింజలు, తోట పంటల సాగును ప్రోత్సహించాలి. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలి. చీడపీడల



నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలి. పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందిస్తే దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.

పంట అవశేషాలను కాల్చొద్దు

వరి కోతల అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చివేయకూడదని రైతులకు సూచించారు. వాటిని శాస్త్రీయ పద్ధతుల్లో కుళ్లబెట్టి కంపోస్టు ఎరువుగా తయారు చేసుకోవాలి. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు దెబ్బతింటాయి. నేలలోని సేంద్రియ పదార్థాలు తగ్గుతాయి. పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుంది. అందువల్ల పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నీటి పొదుపుతో సాగు ఖర్చులకు కళ్లెం

నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలి. సాధ్యమైన చోట బిందు సేద్యాన్ని అనుసరించాలి. వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలి. పంటలకు అవసరమైన మేరకే నీటిని అందించాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ పద్ధతులతో నీటి వృథాను అరికట్టడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకోండి.. ఆరుతడి



పంటలు సాగు చేయండి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి. నీరు తక్కువగా అవసరమయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వర్షాధార ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేయాలి. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని కోరారు.

నేల, నీటి సంరక్షణ ప్రతి రైతు బాధ్యత

భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే ఇప్పటి నుంచే నేల, నీటిని సంరక్షించుకోవాలని కార్యక్రమంలో సూచించారు. ఆధునిక శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి. పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రకృతి వనరులను కాపాడుకుంటూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా రైతులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనాదుల బాలపోచయ్య, మండల వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, క్షేత్ర సహాయకుడు నర్సింగరావు, రైతులు పాల్గొన్నారు.

పెద్దవంగర కాంగ్రెస్‌లో కొలువుదీరిన నూతన కమిటీ!



-మండల అధ్యక్షుడిగా రంగు మురళి గౌడ్‌కు బాధ్యతలు
-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కమిటీ ప్రకటన

పెద్దవంగర, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నూతన మండల అధ్యక్షులుగా రంగు మురళి గౌడ్. ఉపాధ్యక్షులుగా దాసరి శ్రీను, పన్నేరు వేణు, సీతారాం నాయక్ ప్రధాన కార్యదర్శులు ఎం.డి పాషా, అన్నపురం శ్రీనివాస్, బండారు వెంకన్న, ముసుకు శోభన్ కార్యదర్శులుగా పాకనాటి రాహుల్ రెడ్డి, పాక అనిల్, లావణ్య యాదవ్, తేజావత్ జమున యాకన్న, పెరుగు మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రవి, అశ్వినీ ముసుకు.కార్యవర్గ సభ్యులుగా ధరావత్ మోతీరామ్, ఎర్ర యాదగిరి, జాటోత్ జలాల్ పతి, జాతోత్ మోహన్, సంతోష్ యాదవ్, మాడిపెద్ది మల్లమ్మ. ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చెరుకు సత్యం బీసీ సెల్ అధ్యక్షులుగా మద్దెల యాకయ్య మైనారిటీ సెల్



బాధ్యుడు రహీమ్ ఉద్దీన్ కిసాన్ సెల్ బాధ్యుడు గద్దల ఉప్పలయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాతోత్ వెంకన్న మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర ఎన్నికయ్యారు ఈ నూతన కమిటీ సభ్యుల అందరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకత్వం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నెమరుగోమ్ముల ప్రవీణ్ రావు, జాటోత్ నెహ్రూ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ డాక్టర్ సంకెపెల్లి రవీందర్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్ ముత్తినేని సోమన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగులో రైతులు నివారణ చర్యలు చేపట్టాలి

-ఖైంసా డివిజన్ ఉద్యాన అధికారి షేక్ జావిద్ పాషా

ముధోల్:29అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ఎల్ నినో ప్రభావంతో ఆయిల్‌పామ్ పంటల సాగులో రైతులు నివారణ చర్యలు చేపట్టాలని ఖైంసా డివిజన్ ఉద్యాన అధికారి షేక్ జావిద్ పాషా సూచించారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ రైతు వేదికలో ఉద్యాన ప ట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యం లో ఆయిల్‌పామ్ సాగులో ఎల్‌నినో ప్రభావం,నివారణ చర్యలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి ఆయన మాట్లాడారు.ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మొక్కలకు తగినంత నీటిని అందించడం తోపాటు సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులను వినియోగించాలన్నారు. పొటాష్ ఎరువుల వాడకంపై శాస్త్రీయ సూచనలు పాటించడం ద్వారా నీటి కొరత వల్ల కలిగే ఇబ్బందులను కొంతవరకు తగ్గించవచ్చని వివరించారు.మొక్కల్లో 30 నుంచి 35 ఆకులు ఉండేలా తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని



సూచించారు.మొక్కల చుట్టూ సూక్ష్మ వాతావరణాన్ని మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని, పంట వ్యర్థాలను మల్చింగ్‌గా వినియోగించడం ద్వారా నేలలో తేమ త్వరగా ఆవిరి కాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. నీటి సంరక్షణ కోసం పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. నీటి కుంటల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు సహాయం అందించే అవకాశం ఉందని వివరించారు. ఆయిల్‌పామ్ పంటతోపాటు



పరాగసంపర్క కీటకాలపై ఎల్‌నినో ప్రభావం ఎలా ఉంటుందో కూడా ఆయన వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త దినేష్, మండల వ్యవసాయ అధికారి రచన,ముధోల్ వ్యవసాయ విస్తరణ అధికారి రాణి, ఉద్యాన విస్తరణ అధికారి మోయిన్ మియా, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు, ముధోల్, తానూర్, బాసర మండలాలకు చెందిన ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్--19 జూనియర్ కళాశాలల బాలబాలికల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌ను గురువారం భాగత్ నగర్‌లోని కే.హెచ్.ఆర్. క్రీడా అకాడమీలో నిర్వహించారు.ఎఈ పోటీలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ ఆంజనేయ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్, సీనియర్ సూపరింటెండెంట్ బల్బీర్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రమశిక్షణ, పట్టుదలతో రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు



ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.హెచ్.ఆర్. అకాడమీ డైరెక్టర్ డి. గౌతమ్ రెడ్డి, వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు కే. సరిత, అశోక్, రాజశేఖర్, బానోతు రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రతకు వీసీపీసీ కమిటీ అండ

-బాల్య వివాహాల నివారణకు సమష్టి కృషి చేయాలి
-సర్పంచ్ ఆర్. బాబు నాయక్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ వెల్జర్ల గ్రామంలో బాలల భద్రత, హక్కుల పరిరక్షణకు ముందడుగు పడింది. చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, బాలలపై జరిగే హింస, వేధింపులను అరికట్టడం, బాల్య వివాహాల నివారణ లక్ష్యంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ (వీసీపీసీ)ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు బాలల హక్కులు, వారి రక్షణ బాధ్యతలు, బాలలపై జరిగే హింసను గుర్తించడం, బాల్య వివాహాలను అడ్డుకునే చర్యలపై



అవగాహన కల్పించారు. పిల్లలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ ఒక్క శాఖకే పరిమితమైన బాధ్యత కాదని, తల్లిదండ్రులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి చిన్నారికి రక్షణ, గౌరవం, భద్రత కల్పించడంలో వీసీపీసీ కమిటీ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి హింస, వేధింపులు జరిగినా నిర్లక్ష్యం చేయకుండా స్పందించాలని, బాల్య వివాహాల నివారణకు సమాజమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జాహ్నవి, ఐసీపీఎస్ సిబ్బంది శ్రీలత, అశ్విత, ఎన్‌జీఓ సిబ్బంది గీత, అంగన్‌వాడీ టీచర్, తల్లులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



-రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.

బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండల కేంద్రంలోని జనరల్ ఫంక్షన్ నందు పోతంగల్ కోటగిరి మండలాలలోని బస్వాపూర్ రాంపూర్ సుద్దులం ఏక్లాస్ పూర్ బర్దిపూర్ కొత్తపల్లి కోటగిరి ఎత్తొండ యాద్గార్ పూర్ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కోటగిరి మండలంలోని 29 మంది లబ్ధిదారులకు 29 లక్షల 3 వేల 364 రూపాయల చెక్కులను, పోతంగల్ మండలంలోని 30 మంది లబ్ధిదారులకు 30 లక్షల 3వేల



480 రూపాయల చెక్కులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయా గ్రామాల సర్పంచులతో పాటు స్థానిక నాయకులతో కలసి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ ఏఎంసీ చైర్మన్ అనిల్ కులకర్ణి బస్వాపూర్ సర్పంచ్ పుట్ట శ్రీధర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ వివిధ గ్రామాల సర్పంచులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ లో నిర్వహించే ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయలి

-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 29:(తెలంగాణ పత్రిక):-

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భారత ప్రజా తంత్ర యోజన సంఘం డివైఎఫ్ఐ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఓఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ వీర తెలంగాణ సాయుధ పోరాటాల వారసత్వం ఉన్న నల్లగొండ ప్రాంతంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు నిర్వహించడం గర్వకారణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెడుతుంటే ఏఐకేఎస్ రైతు జాతీయ సంఘం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరా



టాలు చేస్తూ 50అంచుల ఛాతి అని విర్రవీగే నరేంద్ర మోడీ మెడలు వంచేటట్టు నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేటట్టు ఏఐకేఎస్ జాతీయ సంఘం రైతుల పక్షాన పోరాటం చేసిందన్నారు. కావున ఈ సంఘం మహాసభలు జయప్రదం కొరకు రైతులు వేలాది సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15వ తారీఖు నాడు జరిగే భారీ బహిరంగ సభ రెడ్ షర్ట్ వాలంటరీ కవాతుకు వేలాది మంది యువకులు కవాతులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలినో ప్రభావం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతంగానికి నిత్యావసర సరుకులు 12రకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు మహాసభ జయప్రదం కొరకు రైతాంగం యువకులు మేధావులు నల్గొండ జిల్లాలో 15వ తారీఖు నాడు నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జగన్, వీరన్న, సంపత్, డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం రవి నాయక్, సమీర్, కార్తీక్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



-అధికారులు--ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

-ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

పాలకుర్తి అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి కీలక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి



అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పాలకుర్తి మండలాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో పాలకుర్తి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

-రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డితో పవన్ కుమార్ భేటీ

నంగునూరు, అక్టోబరు 29(తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో గురువారం సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులకు పదవులు, బాధ్యతలు లభించడం సంతోషకరమని అన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వాటిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. యువత సమస్యలపై స్పందిస్తూ వారి హక్కుల సాధనకు యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండాలని సూచించారు.

నంగునూరు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

పవన్ కుమార్ నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని సాదుల పవన్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పిడిశెట్టి ప్రభాకర్, సిర్రం భాను తదితరులు పాల్గొన్నారు.

యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-జీడీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను అభినందించిన:ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్



తానూర్: 29అక్టోబర్(తెలంగాణ పత్రిక)

గ్రామీణ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు రాణించేందుకు భైంసా పట్టణంలోని జీడీఆర్ మెమోరియల్ ట్రస్ట్ , వ్యవస్థాపకులు, ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డా.అనిల్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. గ్రంథాలయాలతో విద్యార్థులు పుస్తక పఠనం చేసినట్లయితే అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చ అని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా పలువురు నాయకులు సన్మానించారు. అదేవిధంగా గ్రంథాలయాన్ని జీడీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ను శాలువాతో సర్పంచ్, స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఐఈ వో పరశురాం,ఎంఈఓ నరేందర్,సీనియర్ వైద్యులు దామోదర్ రెడ్డి, స్థానిక డాక్టర్లు,గ్రామ సర్పంచ్ సుగంధ, ఉప సర్పంచ్ పారుక్, కార్యదర్శి, వార్డుసభ్యులు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రవికిరణ్,అధ్యాపకులు, విద్యార్థులు ,నాయకులు, ఆయా గ్రామ సర్పంచులు, తదితరులు ,పాల్గొన్నారు.

చారకొండ బస్‌స్టాప్ వద్ద పత్తి బెడ్ల లారీ బోల్తా

-తృటిలో తప్పిన పెను ప్రమాదం.. ఎవరికీ గాయాలు లేవు

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 29:



నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలోని బస్‌స్టాప్ సమీపంలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. కల్వకుర్తి సమీపంలోని గూడూరు నుంచి తమిళనాడుకు పత్తి బెడ్ల లోడుతో వెళ్తున్న లారీ తెల్లవారుజామున సుమారు 5:25 గంటల సమయంలో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. తెల్లవారుజామున కావడంతో బస్‌స్టాప్ వద్ద ప్రజల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరూ గాయపడకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.బస్‌స్టాప్ సమీప ంలో లారీ బోల్తా పడటంతో కొద్దిసేపు స్థానికులు అప్రమత్తమయ్యారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బాణి

ఎమ్మెల్యే సొంత మండలానికే కరువు గుర్తింపు లేదా

-సొంత మండలం తలకొండపల్లిపై అధికారుల నివేదికలేంటి?

కల్వకుర్తి అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



తలకొండపల్లిని కరువు మండలాంగ ప్రకటించాలని డిమాండ్ తలకొండపల్లి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ కల్వకుర్తి ఎమ్మెల్యే సొంత మండలమైన తలకొండపల్లిలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆ మండలానికి చోటు కల్పించకపోవడం పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఆమనగల్, కడ్తాల్, మాడుగుల మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సొంత మండలమైన తలకొండపల్లిని జాబితాలో చేర్చకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే సొంత మండలంలో కరువు పరిస్థితులను అధికారులు గుర్తించలేకపోయారా? లేక క్షేత్రస్థాయి పరిశీలనలో లోపాలు జరిగాయా?" అని నిలదీశారు. తలకొండపల్లి మండలంలో ఎన్ని ఎకరాల్లో ఏయే పంటలు సాగు చేశారు? ఎల్ నినో ప్రభావంతో ఎక్కడెక్కడ పంటలు ఎండిపోయాయి? భూగర్భ జలాలు ఎంతమేర అడుగంటాయి? విద్యుత్ సమస్యలు సాగుపై ఎలాంటి ప్రభావం చూపాయి? అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయచేయ లేదని అన్నరు. తలకొండపల్లి కి తూర్పు కు ఉన్న అమనగల్లు, పడమర కేశంపేట, ఉత్తరం కందుకూరు, దక్షిణం మిడ్జిల్ మండలాలు కరువు మండలాలు అయినప్పుడు తలకొండపల్లి ఎందుకు కాదని ప్రశ్నినించారు.

జగిత్యాల పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పారిశుధ్యం పై పలు తీర్మానాలు

-మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి

-హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి అధ్యక్షతనలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశం వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. చెత్త నిర్వహణలో ఆధునిక విధానాలు ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో మన నుంచే మార్పు ప్రారంభం కావాలని ఆధునిక పద్ధతులతో పారిశుద్ధ్య నిర్వహణ పట్టణ అభివృద్ధికి కౌన్సిల్ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రొజెక్టర్ ద్వారా ఆధునిక పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. చెత్తను మూలస్థాయిలోనే వేరు చేయడం మున్సిపల్ సిబ్బందికి సహకరించడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ చెత్త నిర్వహణలో ఆధునిక విధానాలను అవలంబిస్తూ పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పొగ దుర్వాసన వంటి సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్తను మూలస్థాయిలోనే తడి పొడి చెత్తగా వేరు చేసి సేకరించడం వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేయడం ద్వారా ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వివరించారు. గతంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చెత్త తిరిగి పేరుకు పోకుండ దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి సారించాలని తెలిపారు. చెత్త నిర్వహణలో ఆధునిక యంత్రాలు బేలర్లు ఇంటర్మీడియట్ కలెక్షన్ పాయింట్లను వినియోగించుకోవాలని తెలిపారు. చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ధరూర్ క్యాంప్‌లో ఇంటర్మీడియట్ కలెక్షన్ పాయింట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే కేటాయించారు. ఈ కేంద్రం ద్వారా పొడి చెత్తను వేరు చేసి బేలర్ల సహాయంతో కట్టలుగా తయారు చేయడం వల్ల చెత్త రవాణాను సులభతరం చేయడంతో పాటు వ్యర్థాల నిర్వహణను మరింత క్రమబద్ధీకరించవచ్చని వివరించారు. 99 రోజుల ప్రజాపాలన కార్యాచరణలో భాగంగా జగిత్యాల పట్టణంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్వయంగా చొరవ తీసుకొని ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం ప్రజలకు చెత్త బుట్టలను అందుబాటులో ఉంచడం ద్వారా చెత్త సేకరణ తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం పరిసరాల పరిశుభ్రతపై చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ నిధులతో క్యాంపులోని శ్రీకోదండ రామాలయం జడ్జి క్వార్టర్స్ సమీపంలో ఫెన్సింగ్ వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి బీపీవీపీ ప్రాంతంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ కాలనీల్లో ఫెన్సింగ్ పనులు వైద్య కళాశాలకు తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు వంటి అంశాలకు ఆమోదం తెలిపారు. ఎల్ఈడీ వీధి దీపాలు హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్ వ్యవస్థల నిర్వహణ తాగునీటి సరఫరా మోటార్లు వాల్వులు జనరేటర్ల మరమ్మతులు వివిధ వార్డుల్లో డ్రైనేజీ మరమ్మతులు సీసీ పనులు నీటి సరఫరా బావుల నిర్వహణ మోతె చెరువు పార్కులో ఫెన్సింగ్ రహదారుల అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను పరిశీలించి ఆమోదం తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా స్వచ్ఛ ఆటోల మరమ్మతులు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణతో పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన చర్యలకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పారిశుద్ధ్య నిర్వహణ తాగునీటి సరఫరా వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా మున్సిపాలిటీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని వాణి కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ జీనత్ పర్వీన్ మునీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కె. సత్యప్రణవ్, కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు కార్యక్రమం పై అవగాహన

-అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ.



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.



కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ అంగన్వాడి కేంద్రంలో క్షేత్రస్థాయిలో చేసే వెయ్యి రోజుల సేవా కార్యక్రమంలో భాగంగా కోటగిరి సెక్టర్ లోని అంగన్వాడీ టీచర్లకు బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు అనే కార్యక్రమం పై సూపర్వైజర్ కొమరవ్వ అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గర్భిణి స్త్రీ గర్భస్థ కాలం నుండి పుట్టిన బిడ్డకు ఐదు సంవత్సరాల వరకు సరైన పోషణ ఆరోగ్యకరమైన ఎదుగుదలను నిర్ధారించడం కోసం అవసరమైన సలహాలను అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణకుమారి విజయలక్ష్మి డి. విజయలక్ష్మి వనమాల రాణి శారద గంగమణి సాయమ్మ కళావతి సునీత వి.విజయలక్ష్మి శారద సాయవ్వ దురుపతి వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో అండ

-కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-15 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

అందజేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక)



పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా సహాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల, మున్సిపాలిటీ పరిధికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం రూ.15,00,250 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వివాహ ఖర్చులకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై క్షేత్రస్థాయి పరిశీలన

-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి: ఎంపీడీవో శ్రీధర్

తాసూర్: 29అక్టోబర్(తెలంగాణ పత్రిక)





మండలంలోని జౌలా(కె)గ్రామంలో గురువారం ఎంపీడీవో శ్రీధర్ సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్నారు. వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని, పెండింగ్ పనులను పూర్తిచేసి సొంతింటి కలను సాకారం చేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇరేష్ మధునేకర్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

గడ్డమీది గురువయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు.... రొండి శ్రీనివాస్

మాడుగులపల్లి నల్గొండ//అక్టోబర్ 29: (తెలంగాణ పత్రిక): -



మాడుగులపల్లి మండలం లోని కల్వేల పాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీది గురువయ్య మరణించటం పార్టీకి తీరని లోటు అలాగే ఆయన బ్రతికున్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా సీనియర్ నాయకులుగా గ్రామంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవ చేశాడు కావున ఆయన మరణానికి జిల్లా కమిటీ తరపున సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కార్యక్రమంలో ఐద్వార్ జిల్లా సహాయ కార్యదర్శి పాతూరి గోవర్ధన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేముడాల బిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పెంటమల సుకన్య, పార్టీ మండల కమిటీ సభ్యుడు బిక్షం, శాఖ కార్యదర్శి ఏసోబు, సీనియర్ నాయకులు చిట్యాల శ్రీనివాస్, మార్కయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత బాల్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-బాలల హక్కుల పరిరక్షణపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన.

-పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 29







ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం సురక్షిత బాల్యం అభియాన్‌లో భాగంగా గురువారం పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాబు క్యాంపులో విద్యార్థులకు సురక్షిత బాల్యం, బాలల హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి ఎం.రాజేందర్ విద్యార్థుల చేత బాలల రక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ప్రతిజ్ఞ అనంతరం పాఠశాల ఉపాధ్యాయులుకు పోక్సో చట్టం,బాలల హక్కులు, బాలలపై జరిగే నేరాల నివారణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు.బాలలపై జరిగే వేధింపులు,దోపిడీ,ఇతర అన్యాయాలను గుర్తించి, అటువంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు తగిన చర్యలు తీసుకోవడంలో ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలల రక్షణ చట్టాలపై ప్రతిరోజూ అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా తెలియజేసేలా పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని పేర్కొన్నారు.బాలల హక్కులను కాపాడటం, బాలలపై జరిగే నేరాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థుల భద్రతకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

-నంగునూరును కరువు మండలంగా ప్రకటించాలి
-లేదంటే పాదయాత్ర చేపడతాం
-బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వల్లపు రెడ్డి రజినీకర్ రెడ్డి, పరకాల తిరుపతిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్ రామ్ రెడ్డి

నంగునూరు, అక్టోబరు 29 (తెలంగాణ పత్రిక) :

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వల్లపు రెడ్డి రజినీకర్ రెడ్డి, పరకాల తిరుపతిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్ రామ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి కొరతతో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో నంగునూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించకపోతే మండలంలో పాద యాత్ర చేపట్టి క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

వర్షాల భయంతో రైతుల ఆందోళన

జిల్లాలో ఇప్పటికే పలువురు రైతులు పంటలను కోసి ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని రజినీకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తెలిపారు. ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో వాతావరణం మేఘావృతమై వర్షాలు



కురిసే అవకాశాలు ఉండటంతో ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం జరగడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సిద్ధి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులకు నష్టం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

కాలువల పనులు అసంపూర్తి.. ఎండుతున్న పంటలు

ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, రంగ నాయక సాగర్ కాలువల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటంతో నంగునూరు మండలంలోని రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీరు అందక పంటలు ఎండి పోతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, మండలంలో నెలకొన్న పరిస్థితులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం తోపాటు రైతులకు అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పాదయాత్ర చేపడతాం

నంగునూరు మండలంలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బీజేపీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి గ్రామాల్లో పంటలు ఎండిపోతున్న తీరును, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు ప్రత్యక్షంగా చూపిస్తామని హెచ్చరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలని విజ్ఞప్తి చేశారు. సాగునీటి సమస్యలను పరిష్కరించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కటుకూరు భూపాల్ రెడ్డి, కోల శ్రీకాంత్ గౌడ్, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, మద్దూర్ శ్రీనివాస్ గౌడ్, సత్తిరెడ్డి, సతీశ్ గౌడ్, యాదగిరి, పోల్సాని కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం

-జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆదేశాలు
-మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ 20 గ్రామాల అధ్యక్షుల ఎంపిక కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆదేశాల మేరకు గంభీరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అభ్యర్థులను ప్రకటిస్తున్నట్టు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు నూతనంగా నియామకమైన ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు వెంటనే తమ తమ విధులను నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయలని తిరుపతి గౌడ్ ఆదేశించారు



నియమకమైన ఆయా గ్రామ అధ్యక్షుల వారి పేర్లు



1 గంభీరావుపేట పట్టణం నల్ల రాజ్ కుమార్
2 మల్లుపల్లే మరాటి భూదయ్య
3 గజసింగవరం
బనావత్ సతీష్,
4 రాజేశ్వర్ రావు నగర్ పల్లపు రాములు
5 జగదాంబ తండా భూక్య మోహన్,
6 నర్మాల రాగుల మహేందర్
7 కోళ్ళమద్ది భూపతి మైపాల్,
8 నాగంపేట నర్ర పద్మ రెడ్డి,
9 పొన్నాలపల్లి పొన్నాల సుమలత,
10 లింగన్నపేట అల్లెపు రమేష్,
11 రాజుపేట దిండి నవీస్,
12 దేశాయిపేట జక్కుల నర్సయ్య
13 మల్లారెడ్డిపేట బిచ్చాల రాజ్ రెడ్డి
14 గోరంటాల రుద్రోజి భాస్కర్
15 కొత్తపల్లి చింతల అనిల్
16 శ్రీగాధ కత్తుల చంద్రం,
17 ముచ్చర్ల తండామాలోత్. ఆంజనేయులు
18 సముద్రలింగాపూర్ బొల్లి మల్లేశం
19 దమ్మన్నపేట అక్కల చంద్ర గౌడ్
20 ముస్తఫానగర్ శివంది దేవేందర్
లను గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని కాంగ్రెస్ మండలాధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ తెలిపారు..

గురువుల ఆశీస్సులతో సన్మార్గంలో నడవాలి



-మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజలో
-మాజీ డిప్యూటీ స్పీకర్. పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 29 అక్టోబర్

గురువుల ఆశీస్సులతో జీవితంలో సన్మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మిక విలువలను ఆచరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి నివాసంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.


ప్రతి ఒక్కరిలో దైవత్వాన్ని గుర్తించాలి
శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి

భగవంతుడు నిర్దిష్టమైన పేరు, రూపానికి పరిమితం కాదని, ప్రతి ఒక్కరిలోనూ దైవత్వాన్ని గుర్తించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మనకు సహాయపడే వ్యక్తులను గౌరవించాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కర్తవ్యాన్ని విస్మరించకూడదని, చేయాల్సిన పనిని నిష్ఠతో నిర్వహించాలని హితవు పలికారు.కోట్ల రూపాయలు వెచ్చించి అన్నదానం చేసినా, ముందుగా కన్నవారైన తల్లిదండ్రులకు అన్నం పెట్టి,



వారి బాగోగులు చూసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమతో చూడాలని, సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. బట్టి జగపతి నిష్ఠతో, పవిత్రమైన జీవన విధానాన్ని అలవర్చుకుని పాదుకా పూజ నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఆయన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పాదుకా పూజ గురువుల పట్ల భక్తి, గౌరవాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక విలువలను చాటిచెబుతాయని అన్నారు. గురువుల బోధనలను ఆచరిస్తూ ప్రేమ, సేవాభావంతో సమాజానికి మేలు చేయాలని సూచించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.స్వామివారు మెదక్ పట్టణానికి విచ్చేసి తమ కుటుంబంతోపాటు పట్టణ ప్రజలను ఆశీర్వదించడం ఆనందంగా ఉందని బట్టి జగపతి తెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన పద్మా దేవేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి,కంఠరెడ్డి. తిరుపతి రెడ్డికి,మెదక్ బ్రాహ్మణ మండలి సభ్యులు, వివిధ గ్రామాల పెద్దలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

కోరుట్ల కల్లూర్ గ్రామ శివారులో దిశా ట్రైనింగ్స్ గల్ఫేడ్జ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్




జగిత్యాల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల కల్లూర్ గ్రామ శివారులో దిశా ట్రైనింగ్స్ గల్ఫేడ్జ్ శిక్షణ కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రారంభించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆఫ్‌లైన్‌లో ఆన్‌లైన్‌లో శిక్షణ అందిస్తున్న సంస్థ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఇలాంటి సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే సంజయ్ ఆకాంక్షించారు.




అమరవీరుల స్ఫూర్తితో.. రక్తదానం




-తొర్రూరులో మెగా శిబిరం.. 120 యూనిట్ల రక్తం సేకరణ
-రక్తదానం ప్రాణదానంతో సమానం
-ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి: ఎస్పీ శబరీష్

పాలకుర్తి/తొర్రూరుటెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక లయన్స్ క్లబ్ వేదికగా నిర్వహించిన ఈ శిబిరంలో 120 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు. తొర్రూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, పౌరులు, మీడియా ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. విధి



నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను సమాజం ఎప్పటికీ మరువదన్నారు. వారి త్యాగస్ఫూర్తిని ప్రజలకు చాటిచెప్పడంతోపాటు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం అత్యంత గొప్ప మానవతా సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఆరోగ్యపరమైన అర్హతలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత



సామాజిక బాధ్యతతో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. రక్తదాన శిబిరానికి సహకారం అందించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, వరంగల్; లయన్స్ క్లబ్, తొర్రూరు; అమ్మ హాస్పిటల్, తొర్రూరు ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన తొర్రూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పోలీసు శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బలం

కోటగిరి పీఎం శ్రీ పాఠశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన

-అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ.





కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.

విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ. సాయి శివ సూచించారు. నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, బోధన్ మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ కోటగిరి పాఠశాలలో 'పోక్సో, బాలల హక్కులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు' అనే అంశాలపై శనివారం ఘనంగా అవగాహన సదస్సు నిర్వహిం చారు.?ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి సాయి శివ మాట్లాడుతూ..... బాలల భద్రత కోసం అమలులో ఉన్న పోక్సో చట్టం, లైంగిక వేధింపుల నిరోధక నిబంధనలను వివరించారు. విద్యార్థులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కలిగిస్తూ, ఏదైనా సమస్య ఎదురైతే భయం వీడి తల్లిదండ్రులను, ఉపాధ్యా యులను, పోలీసులను ఆశ్రయించాలని కోరారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మైనర్లు వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ రావు, బోధన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంగా రెడ్డి, సీనియర్ సివిల్ కోర్టు ఏసీపీ బి. రవీందర్, ఎస్ఐ. శ్రీనివాస్ యాదవ్ పలువురు న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

తొర్రూరు మండల కాంగ్రెస్ కార్యదర్శిగా జాటోత్ సురేష్

-పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : సురేష్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా దుబ్బ తండాకు చెందిన జాటోత్ సురేష్ నియమితులయ్యారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి ఆయన అందించిన సేవలను గుర్తించిన నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. మండలంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్రిడ్జ్ లేకుండా రోడ్డు పక్కనే రోజంతా మటన్ విక్రయం

-ఇల్లంతకుంటలో పట్టించుకోని అధికారులు

ఇల్లంతకుంట, అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మటన్ దుకాణాల దందా విచ్చలవిడిగా సాగుతోంది. ఉదయం కోసిన మటన్ ను రోడ్డు పక్కన దుకాణం ఏర్పాటు చేసుకుని, పైన చిన్నగా బట్ట కట్టి ఉదయం నుంచి రాత్రి వరకు అలాగే రోడ్డు పక్కన విక్రయిస్తున్నారు. కనీసం ఫ్రిడ్జ్ సౌకర్యం కూడా లేకుండా నిల్వ మాంసాన్ని విక్రయిస్తుండటంతో దుమ్ము, ధూళి పట్టి ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారింది.దసరా ముందు వరకు కిలో రూ-800 ఉన్న మటన్ ధరను దసరా తర్వాత ఏకంగా రూ.900 కి పెంచి విక్రయిస్తున్నారు. దీనికి తోడు ఆడ మేకను, ఆడ గొర్రెను మగ మేక (పొట్టేలు) గా ముస్తాబు చేసి అమ్ముతూ ప్రజలతో ఆట ఆడుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైన మటన్ దుకాణాలు పెట్టుకుని, పశువైద్య పరీక్షలు లేకుండా, నాణ్యత లేని మాంసం అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు, గ్రామ సర్పంచ్, పాలకవర్గం మటన్ షాపులపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, పట్టుదలతో కృషి చేయాలి

- సురక్షిత్ బచ్పన్ అభియాన్ బాలలపై లైంగిక నేరాల నిరోధానికి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం
- పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన
- సిరిసిల్ల రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి గడ్డం మేఘన





రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు పట్టుదలతో, క్రమశిక్షణతో, నిరంతరం కృషి చేయాలని సిరిసిల్ల రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి గడ్డం మేఘన అన్నారు.గురువారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గీతానగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు.పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం ప్రకారం, పిల్లలపై లైంగిక వేధింపులు లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలు జరిగినప్పుడు వాటిని నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, బాధిత పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ సహాయం అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినప్పుడు వాటిని దాచిపెట్టకుండా, చట్టప్రకారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాధిత పిల్లల వ్యక్తిగత వివరాల గోప్యతను కాపాడుతూ వారికి మానసిక ధైర్యం, భరోసా కల్పించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇంచార్జి హెడ్ మాస్టర్ యం.తిరుపతి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, కళ్యాణి, కుంట శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణం లోని 29వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన... ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 29:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని బంగారు గడ్డ 29వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, 29వ వార్డు కౌన్సిలర్ జావీద్, ఇతర కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచి, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, రహదారులు మరియు ఇతర సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మెకు మాల మహానాడు సంపూర్ణ మద్దతు

-17వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె.

-ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: కొంపెల్లి విజయ్ కుమార్.





రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 17వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మాల మహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉమ్మడి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్ నిరసన కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే చర్చలు జరిపి సమ్మెను విరమింపజేసే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం మాల మహానాడు వారికి అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సంతోష్, ఉపేందర్, వివేకానంద, సంతోష, రేణుక, సంధ్య, చందు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టింగుల్లో అవకాశం కల్పించాలి

-ప్రాధాన్యత గల శాఖలన్నీ ఒకే సామాజిక వర్గానికి కేటాయిస్తారా

-అనుభవం,నిజాయితీ,నిబద్ధత కలిగిన బీసీ అధికారులకు ప్రభుత్వం అండగా నిలవాలి..... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 29:(తెలంగాణ పత్రిక):-

అనుభవం నిజాయితీ, సిన్సియారిటీ పరిపాలనా నైపుణ్యం కలిగిన బీసీ అధికారులకు ప్రభుత్వం అండగా నిలవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీ భవన్ లో మాట్లాడుతూ బీసీ అధికారులకు ప్రాధాన్యత గల శాఖల్లో అవకాశాలు కల్పిస్తూ, వారి ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. పైరవీ లకు తావు లేకుండా బీసీ వర్గాలకు చెందిన అధికారులు తమ ప్రతిభతో కష్టపడి పనిచేసే తత్వంతో పరిపాలనా వ్యవస్థలో ముందుకు వస్తున్నప్పటికీ,వారికి కీలక బాధ్యతలు అప్పగించే విషయంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందన్నారు. అర్హతలు అనుభవం పనితీరు ఆధారంగా బీసీ అధికారులకు కీలక పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్, యాదవ్ బీసీ యువజన సంఘం నాయకులు గూడూరు భాస్కర్, చందూగౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

భాజపా నాయకుల అరెస్టు

పాలకుర్తి అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక):

ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరుప్పుల మండల కేంద్రంలో జరిగిన పత్రికల సమావేశంలో చేసిన ఆరోపణలో బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి డబ్బులు తీసుకున్నాడు అని మాట్లాడిన విషయంపై భాజాపా నాయకులు తలపెట్టిన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే తో బహిరంగ చర్చ జరుగ కుండా భాజపా నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించటం జరిగింది.అరెస్ట్ అయిన వారిలో భాజపా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్ తదితరులు ఉన్నారు



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

-రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

హైదరాబాద్ (అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక) :

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ జోన్ పరిధిలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మోతీనగర్‌లోని సుల్తాన్ బాగ్, అశోక్ మార్గ్‌లో ఉన్న బ్రిగేడ్ సిటాడెల్‌లో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు





తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన దాతలందరికీ సీపీ సీవీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెరగాలని, యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ రమణారెడ్డి, ఏసీపీ రాఘవేంద్రరావు, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ పరశురామ్, బోరబండ పోలీస్ స్టేషన్ సీఐ బి. రవికుమార్, ఎస్. ఆర్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఓదెలలో విద్యార్థులకు గోవిజ్ఞాన పరీక్షలు

-భారతీయ సంస్కృతి, గోమాత విశిష్టతపై విద్యార్థులకు అవగాహన

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 29:

ఓదెల: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో గోమాతకు ఉన్న విశిష్ట స్థానం గురించి నేటి విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఓదెల గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్‌లో గోవిజ్ఞాన పరీక్షలు నిర్వహించారు. సనాతన గోసంస్కృతి ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భారతీయ సంస్కృతిలో గోవుకు ఉన్న ప్రాముఖ్యత, సంప్రదాయాల్లో గోమాత స్థానం, పశుసంపద పరిరక్షణ ఆవశ్యకత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన



కల్పించడం ఈ పరీక్షల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు గోవుల సంరక్షణపై బాధ్యతాయుతమైన ఆలోచనలను కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల ఉపాధ్యాయులు, డాక్టర్ మల్లేష్, ముంజాల మహేందర్ విద్యార్థులకు గోమాత విశిష్టత, గోవుల సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గోవిజ్ఞాన పరీక్షల్లో ఆసక్తిగా పాల్గొనేలా ప్రోత్సహించారు. భారతీయ సంస్కృతిలోని విలువలను చిన్ననాటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మన సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించవచ్చని ఈ సందర్భంగా వివరించారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, పర్యావరణం, పశుసంపద పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాల్వంచ మండలంలో దళిత మహిళా ప్రజాప్రతినిధికి తప్పని అవమానాలు

- సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ బాలగౌడ్‌ల అగడాలపై ఎస్సీ కమిషన్ సీరియస్

- ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలని ఎస్ఐ బెదిరింపులు.. రాత్రి పూట పోలీసులను పంపి బలవంతంగా సంతకాలు!

- జిల్లా ఎస్పీకి నోటీసులు జారీ చేసిన జాతీయ ఎస్సీ కమిషన్.....

కామారెడ్డి జిల్లా అక్టోబర్ 29

రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లతో గెలిచి, ప్రజాసమస్యలపై గళం వినిపిస్తోన్న ఓ దళిత మహిళా ప్రజాప్రతినిధికి అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయి. ఓ వైపు సర్పంచ్, ఉప సర్పంచ్‌ల కుల అహంకారం.. మరోవైపు వారికి అండగా నిలవాల్సిన పోలీసులే బెదిరింపులకు దిగడం కామారెడ్డి జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామానికి చెందిన దేవోల్లా ప్రత్యూష అనే దళిత మహిళా వార్డ్ మెంబర్‌కు అదే గ్రామానికి చెందిన సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ కోల బాలగౌడ్ నుండి తీవ్ర వేధింపులు ఎదురవుతున్నాయి. "సర్పంచ్, ఉప సర్పంచ్‌లు నన్ను వార్డ్ మెంబర్‌గా గుర్తించడం లేదు.. నేను ఎస్సీ కులానికి చెందినదాన్ని కావడంతోనే నన్ను అడుగడుగునా అవమానిస్తూ, కులంపేరుతో వేధిస్తున్నారు" అంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదు ఇస్తే.. మాచారెడ్డి ఎస్ఐ బెదిరింపులు, బలవంతపు సంతకాలు!

తమపై జరుగుతున్న అన్యాయంపై బాధితురాలు ప్రత్యూష ధైర్యంగా మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, బాధితురాలికి రక్షణ కల్పించాల్సిన స్థానిక ఎస్ఐయే నిందితుల వైపు మొగ్గు చూపడం గమనార్హం. ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని ఎస్ఐ బాధితురాలిని తీవ్ర భయాందోళనలకు గురిచేశారు. ఏకంగా రాత్రి సమయాల్లో బాధితురాలి ఇంటికి పోలీసులను పంపి, భయపెట్టి బలవంతంగా రాజీ పత్రాలపై, సంతకాలు పెట్టించుకున్నారు అని ప్రత్యూష తెలిపారు.

రంగంలోకి జాతీయ ఎస్సీ కమిషన్ - ఎస్పీకి నోటీసులు:

స్థానిక పోలీసుల తీరుతో ప్రాణభయంతో పాటు తీవ్ర మానసిక క్షోభకు గురైన బాధితురాలు ప్రత్యూష, నేరుగా జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించి పోలీసుల బెదిరింపులను కూడా ఫిర్యాదులో పొందుపరిచారు. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన జాతీయ ఎస్సీ కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 కల్పించిన అధికారాల ప్రకారం విచారణకు ఆదేశించారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా ఎస్పీకి అధికారికంగా నోటీసులు జారీ చేసిన కమిషన్, కేవలం 15 రోజుల్లోగా సమగ్ర యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది. సంఘటన జరిగిన తీరు, ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల అరెస్ట్, ఎస్సీ, ఎస్టీ (ప్రశా) చట్టం కింద బాధితురాలికి అందవలసిన నష్ట పరిహారంతో పాటు, బాధితురాలిని భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా సంతకాలు పెట్టించు కున్న పోలీసుల వ్యవహారశైలిపై కూడా నివేదిక ఇవ్వా లని ఆదేశించింది. గడువులోగా స్పందించని పక్షంలో సివిల్ కోర్టు అధికారుల ద్వారా సమన్లు జారీ చేయాల్సి వస్తుందని హెచ్చరించడంతో, ఈ ఉదంతంపై జిల్లా పోలీస్ వర్గాల్లో సంచలనం రేగింది. దళిత మహిళా ప్రజాప్రతినిధికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

30 తులాల బంగారం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-అంతర్రాష్ట్ర ముఠా సభ్యురాలి అరెస్ట్.. 25 తులాల ఆభరణాలు స్వాధీనం

-ఫేస్‌బుక్ మెసెంజర్‌లో చోరీకి స్కెచ్.. స్విఫ్ట్, ఇన్నోవాల్లో పరార్

-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 29 అక్టోబర్

బస్సు ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును నిజాంపేట పోలీసులు రట్టు చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా బస్సులో చోరీకి గురైన 30 తులాల బంగారు ఆభరణాల కేసును పోలీసులు సవాలుగా తీసుకుని ఛేదించారని, ప్రధాన నిందితురాలిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి సుమారు 25 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. నల్గొండకు చెందిన సూరం స్నేహ ఆగస్టు 26న రాఖీ పండుగ సందర్భంగా తన 30 తులాల బంగారు ఆభరణాలను బ్యాగ్‌లో పెట్టుకుని నిజాంపేటలోని తన తల్లిగారి ఇంటికి బయలుదేరారు. నిజాంపేట చేరుకున్న తర్వాత బ్యాగ్‌లోని నగలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితురాలిని గుర్తించారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ మార్గదర్శకంలో, తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో రామాయంపేట సీఐ బి. సైదా, నిజాంపేట ఎస్ఐ బి. రాజేష్‌లతో



కూడిన ప్రత్యేక బృందాలు సమర్థవంతంగా పనిచేసి సరూర్‌నగర్‌కు చెందిన మేకల సంధ్య (30)ను అదుపులోకి తీసుకున్నాయని ఎస్పీ తెలిపారు. విచారణలో నిందితురాలు తన తల్లి సతుపాటి రాధిక, బంధువు అక్షింతల సంధ్య, బండి మోజెస్, బండి దుర్గలతో కలిసి ముఠాగా ఏర్పడి చోరీకి పాల్పడినట్లు వెల్లడైందన్నారు. చోరీ అనంతరం స్విఫ్ట్ కారు (TS 08 EF 6174)లో హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి ఇన్నోవా క్రిస్టా (TG 07 G 1888)లో పరారైనట్లు తెలిపారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ముఠా సభ్యులు ఫేస్‌బుక్ మెసెంజర్ ద్వారా పరస్పరం సంభాషించుకునేవారని, హైదరాబాద్, కర్నూలు, విజయవాడ, రాజమండ్రి, నిజామాబాద్, మెదక్ ప్రాంతాల్లోని బస్టాండ్లలోనూ చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. నిందితురాలి నుంచి 4 బంగారు చైన్లు, 4 లాకెట్లు, 1 పుస్తెల త్రాడు, 13 ఉంగరాలు, 1 ప్లాటినం ఉంగరం, నల్లపూసల దండలు, కంకణాలు, గాజులు, కమ్మలు, చంపస్వరాలు, ముక్కెర, సిక పువ్వు తదితర సుమారు 25 తులాల ఆభరణాలను



స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను అరెస్ట్ చేసేందుకు, మిగిలిన సొత్తును స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. బస్సులు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు ప్రజలు తమ విలువైన ఆభరణాలు, నగదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చోరీ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసును వేగంగా ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన రామాయంపేట సీఐ సైదా, ఎస్ఐలు రాజేష్, బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుళ్లు రాకేశ్, భాస్కర్, నాగభూషణ్, సాజిద్, లక్ష్మణ్, రాజు, కృష్ణ, శ్రీనివాస్ నాయక్ మరియు ఐటీ కోర్ సిబ్బంది విజయ్, వెంకట్, మహేందర్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

డ్రైవర్కు ఫిట్స్ రావడంతో చెట్టును ఢీకొన్న బస్సు



కామారెడ్డి, అక్టోబర్ 29 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నుంచి మద్దికుంటకు స్థానికుల కథనం ప్రకారం కామారెడ్డి నుంచి మద్దికుంట గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు టీఎంఆర్ ఫంక్షన్ హాలు సమీపంలోకి రాగానే బస్సు డ్రైవర్కు ఫిట్స్ వచ్చింది. దీంతో బస్సు అటూఇటూ కదలడం మొదలుపెట్టింది. దాంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో బస్సు రోడ్డుపక్కన ఉన్న ఓ చెట్టును బలంగా ఢీకొంది. ప్రమాదంలో బస్సులో ఉన్న కొందరు ప్రయాణి కులకు స్వల్పంగా గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘట నాస్థలికి చేరుకుని గాయపడిన ప్రయాణీకులను అంబులె న్సులో జీజీహె

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్



కామారెడ్డి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దోమకొండ, మాందాపూర్, సంగమేశ్వర్, అంచనూరు గ్రామాలలో గురువారం చైర్మన్ అనంత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సహకార సంఘం డైరెక్టర్లు వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ సొసైటీ సీఈవో నవీన్ రైతులు పాల్గొన్నారు.చ్కు తరలించి చికిత్స అందించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్ కు రూ!! 17 కోట్లు మంజూరు

"" సంబరాల్లో కరీంనగర్ ప్రజలు """



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ నగర వాసులను దశాబ్దాలుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి స్వచ్ఛభారత్ మిషన్ కింద బయో మైనింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రూ 17 కోట్లు మంజూరు చేసినందుకు స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ సంతోషం వ్యక్తం చేసినారు కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్ మరియు బండి సంజయ్ కుమార్ కృషికి కృతజ్ఞతగా కోతిరాంపూర్ చౌరస్తాలో స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో ప్రజలు సంబరాలు చేసుకున్నారు.

ఎస్టి బాలుర వసతిగృహం ఆకస్మికంగా తనిఖీ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29



గొల్ల బుద్దారం గ్రామంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ సాగర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో నిత్యావసర సరుకుల నిల్వలు, వాటి నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా వసతి గృహానికి హాజరయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యతనిస్తూ వసతి గృహ నిర్వహణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో వసతి గృహ సంక్షేమాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

దీపావళి వేళ

కల్తీ రాయుళ్లపై ఉక్కుపాదం..

దీపావళి పండుగ వేళ నగరంలోని మిఠాయి తయారీ కేంద్రాలపై టీజీ సేఫ్ అధికారులు, హైదరాబాద్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మొత్తం 13 బృందాలుగా ఏర్పడి క్యూర్ ప్రాంతంలోని 16 ప్రముఖ స్వీట్ తయారీ, విక్రయ కేంద్రాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో ఎలుకల మలం, బొద్దింకలు, ఈగల మధ్య మిఠాయిలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. లైసెన్సులు లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో నడుస్తున్న ఐదు దుకాణాలను అధికారులు సీజ్ చేశారు. మరో ఐదు సంస్థల ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను సస్పెండ్ చేసి, వ్యాపారాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. సోదాల్లో రూ.16,86,018 విలువైన 3,546.5 కిలోల నాణ్యతలేని, గడువు ముగిసిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అనుమానం ఉన్న 22 ఆహార నమూనాలను ల్యాబ్ పరీక్షల కోసం సేకరించారు.

సీజ్ చేసిన ఐదు దుకాణాలు

సీజ్ చేసిన దుకాణాల్లో చంపాపేట్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని బాలాజీ స్వీట్స్, సికింద్రాబాద్ పీజీ రోడ్‌లోని మమతా స్వీట్ హౌస్, కత్తేదాన్ బృందావన్ కాలనీలోని ఎస్.కె. ఫుడ్స్, ఎంజే మార్కెట్‌లోని హమీదీ కన్ఫెక్షనరీస్, చూడీ బజార్‌లోని అన్నపూర్ణ క్యాటరర్స్ ఉన్నాయి. బాలాజీ స్వీట్స్‌లో లైసెన్స్ లేకపోవడం, కార్మికుల పరిశుభ్రత లోపించడం, బొద్దింకల బెడద, వంట మరియు వాషింగ్ ప్రాంతాలు పక్కపక్కనే ఉండటం, మిఠాయిలపై ప్రింటింగ్ ఉన్న న్యూస్‌పేపర్లు కప్పడం గుర్తించారు. మమతా స్వీట్ హౌస్‌లో గడువు ముగిసిన లైసెన్స్‌తో నిర్వహణ, ఈగల బెడద, జిడ్డు పట్టిన ఓవెన్లు, తెరిచి ఉంచిన చెత్తబుట్టలు, గడువు తీరిన నిల్వలు బయటపడ్డాయి. ఎస్.కె. ఫుడ్స్‌లో లైసెన్స్ లేకపోవడంతో పాటు తుప్పు పట్టిన యంత్రాలు ఉండగా, ప్యాక్ చేసిన స్వీట్లపై ముందస్తు తయారీ తేదీ వేసి ప్రజలను మోసం చేస్తున్నట్లు తేలింది. హమీదీ కన్ఫెక్షనరీస్‌లో బాదం పప్పులకు పురుగులు పట్టడం, బొద్దింకలు, గడువు ముగిసిన వస్తువులు, స్వీట్లపై న్యూస్‌పేపర్లు వేయడం కనిపించింది. అన్నపూర్ణ క్యాటరర్స్‌లో వేరుశనగలు, ఆవాల్లో పురుగులు, కుళ్లిన టమాటాలు, ఎలుకల విసర్జనల మధ్య తయారీ జరుగుతున్నట్లు గుర్తించారు.

ఐదు సంస్థల లైసెన్సులు సస్పెన్షన్

లైసెన్సులు సస్పెండ్ అయిన సంస్థల్లో సనత్‌నగర్‌లోని జి. పుల్లారెడ్డి స్వీట్స్, చార్మినార్ చార్‌కమాన్‌లోని ఆగ్రా మిఠాయి ఘర్ రెస్టారెంట్, కత్తేదాన్‌లోని హిరానీ ఫుడ్స్ (మినర్వా స్వీట్స్), వనస్థలిపురంలోని స్వీటోన్ రుచులు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫలక్‌నుమా షంషీర్‌గంజ్‌లోని బాలాజీ శ్రీ కిషన్ మిఠాయి భండార్ ఉన్నాయి. జి. పుల్లారెడ్డి స్వీట్స్‌లో సరైన కేటగిరీ లైసెన్స్ లేకపోవడం, ఎలుకల మలం, కుళ్లిన కూరగాయలు, అపరిశుభ్ర వాషింగ్ ప్రాంతాలు, గడువు ముగిసిన ఆహారాలను అధికారులు గుర్తించారు. ఇక్కడ ఒక్కచోటే రూ.15,03,582 విలువైన 3,133 కిలోల ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగ్రా మిఠాయి ఘర్‌లో తప్పుడు కేటగిరీ లైసెన్స్, ఎలుకలు, ఈగల సంచారం, లేబుల్స్ లేని నిల్వలు, మిఠాయిలకు న్యూస్‌పేపర్ల వినియోగం బయటపడింది. హిరానీ ఫుడ్స్‌లో స్టోరేజ్ ప్రాంతమంతా ఎలుకల విసర్జనలు, జిడ్డు కారే గోడలు, తుప్పు పట్టిన పరికరాలు, సిబ్బందికి ఆప్రాన్లు, షూ కవర్లు లేకపోవడం గమనించారు. స్వీటోన్ రుచులు సంస్థలో స్టోరేజ్ గదిలో ఎలుకల మలం, తప్పుడు లేబుళ్లు, విరిగిన టైల్స్ మధ్య నిలిచిన మురుగునీరు, దుర్గంధభరిత వాష్‌రూమ్‌లు కనిపించాయి. బాలాజీ శ్రీ కిషన్ మిఠాయి భండార్‌లో నిబంధనలకు విరుద్ధమైన లైసెన్స్, జిడ్డుతో నల్లబడిన వంటగది గోడలు, పాత్రలు కడిగేందుకు ప్రత్యేక స్థలం లేకపోవడం, లేబుల్స్ లేని ఫేణీ కార్టన్లు గుర్తించారు.

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం: అధికారులు

మొత్తం ఏడు సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సీజ్ చేసిన ఐదు సంస్థలతో పాటు సనత్‌నగర్‌లోని భారత్ బక్లావా, రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లోని కరాచీ బేకరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నోటీసులు ఇచ్చి, భారీ జరిమానాలు విధించేందుకు చర్యలు చేపట్టారు. హిమాయత్‌నగర్‌లోని శ్రీ శగున్ మిఠాయి వాటికకు లోపాలను సరిదిద్దుకోవాలని ఇంప్రూవ్‌మెంట్ నోటీసు ఇచ్చారు. త్వరలో మళ్లీ తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. లైసెన్సులు లేకుండా వ్యాపారం నడపడం, ఆహార పదార్థాలపై ప్రింటింగ్ ఇంకు ఉన్న న్యూస్‌పేపర్లు కప్పడం, ఎలుకలు, కీటకాల నియంత్రణ పాటించకపోవడం చట్టరీత్యా తీవ్ర నేరమని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ తయారీ కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు వెల్లడించారు...

డిసెంబర్ 14న చలో ఢిల్లీ

-రామ్ లీలా మైదానంలో బీసీల సింహగర్జన..
-జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చకపోతే దేశంలో బీజేపీకి ఇదే చివరి పాలన
-ఓబీసీ కాలమ్ పై స్పందించని రాజకీయ పార్టీల భరతం పడతాం
-వేముల మహేందర్ గౌడ్ హెచ్చరిక..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (: తెలంగాణ పత్రిక) అక్టోబర్ 30

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో డిసెంబర్ 14న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో డిసెంబర్ 14న జరగబోయే బీసీల సింహగర్జనకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది బీసీలు తరలివచ్చి జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ కులగణన చేస్తామని బీసీలకు హామీనిచ్చి పచ్చిమోసం చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై బీసీల పక్షాన నిలబడి



పోరాడాల్సిన కొన్ని రాజకీయ పార్టీలు మౌనం వహిస్తున్నాయని, జనగణనలో కులగణనపై మాట్లాడని రాజకీయ పార్టీల వైఖరిని బీసీ సమాజం గమనిస్తుందన్నారు. బీసీ న్యాయమైన డిమాండ్లపై ఉద్యమించని రాజకీయ పార్టీలను, ఆ పార్టీల అధినేతలను రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. దేశంలో కుక్కలకు, నక్కలకు, పిల్లులకు లెక్కలను తీస్తున్న కేంద్ర ప్రభుత్వం మనుషులుగా జీవనం సాగిస్తున్న ఓబీసీల లెక్కలను తీయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రధాని నరేంద్ర మోడీని ప్రశ్నించారు. కులగణనపై ఇప్పటికే బీజేపీపై బీసీల తిరుగుబాటు మొదలైందని, దేశంలోని 29 రాష్ట్రాలలో బీసీ సమాజమంతా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన ర్యాలీలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలను చేపట్టారని, చివరి అస్త్రంగా లక్షలాది మంది బీసీలతో డిసెంబర్ 14న రామ్ లీలా మైదానంలో బీసీల సింహ గర్జన నిర్వహిస్తున్నామని, డిసెంబర్ 15న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మహేందర్ గౌడ్ వెల్లడించారు. ఓబీసీ అని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ జనగణనలో కులగణన చేపట్టకుండా..కాలక్రమేనా బీసీలను రాజకీయంగా సమాధి చేసేందుకు ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని ఆరోపించారు. బీసీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇలాంటి వైఖరినే కొనసాగిస్తే..బీజేపీ పార్టీలోని బీసీలు ఆ పార్టీపై తిరుగుబాటు ఎగురవేయాలని, బీసీ వ్యతిరేక చర్యలను విడనాడక పోతే దేశంలో భారతీయ జనతా పార్టీకి ఇదే చివరి పాలన అవుతుందని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధికి 3.94 కోట్లు మంజూరు

-హర్షం వ్యక్తం చేసిన చైర్మన్ రొండి రాజు
-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతోనే నిధుల విడుదల
-మర్రిపల్లి వద్ద 12 ఎకరాల్లో మోడల్ మార్కెట్ యార్డ్ నిర్మాణం

వేములవాడ, అక్టోబర్, 29, తెలంగాణ పత్రిక.

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ?3.94 కోట్లు (?3,94,40,000) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ హర్షం వ్యక్తం చేశారు.గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితోనే ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు.వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు స్థలం అవసరమని తెలపగానే, ఎమ్మెల్యే సూచనతో జిల్లా కలెక్టర్ స్పందించి 12 ఎకరాల భూమిని కేటాయించారని చెప్పారు. ఆ స్థలంలో



ఏఎంసీ భవనం, కార్యదర్శి భవనం, నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణానికి దాదాపు రూ.7 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించగా, ప్రభుత్వం రూ.3.94 కోట్లను విడుదల చేసిందని వివరించారు.11 రకాల అభివృద్ధి పనులు. మంజూరైన నిధులతో మర్రిపల్లి నూతన మార్కెట్ యార్డ్ తో పాటు వేములవాడ యార్డ్ లో మౌలిక సదుపాయాల కల్పనకు 11 రకాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చిందని తెలిపారు. మర్రిపల్లి యార్డ్ లో జంగిల్ క్లియరెన్స్, మైదానం సమం చేయడం, చుట్టూ కాంపౌండ్ వాల్, ఆర్ఓ ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, అప్రోచ్ రోడ్డు, విద్యుదీకరణ, హైమాస్ట్ లైట్లు, అలాగే వేములవాడ యార్డ్ లోని కవర్డ్ షెడ్ ను 20 నూతన వ్యాపార గదులుగా మార్చే పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.వేములవాడ నియోజకవర్గాన్ని మోడల్ గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో దాదాపు రూ.1,000 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.250 కోట్లు, 80 ఫీట్ల రోడ్డు విస్తరణకు రూ.46 కోట్లతో పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సరోజ, డైరెక్టర్లు దైత కుమార్, ఖమ్మం గణేష్, గుర్రం విద్యాసాగర్, మ్యాక ప్రవంతి హరి నందన్ రెడ్డి, కత్తి కనకయ్య, వస్తాద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోత్కపల్లిలో 'హాకా' రైతు సేవా కేంద్రం ప్రారంభం

రైతు సంక్షేమమే లక్ష్యమన్న ప్రభుత్వ విప్ విజయరమణారావు



తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 29 :

ఓదెల పోత్కపల్లి రైతన్నలకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను నేరుగా క్షేత్రస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ రైతు సేవా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. రైతులకు నకిలీల భయం లేకుండా, ప్రభుత్వం ద్వారా ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులను ఒకే చోట అందించడానికే ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా, సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పాదకాలు లభించడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోత్కపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులందరూ మార్కెట్‌కు వెళ్లే శ్రమ లేకుండా, తమ గ్రామ పరిధిలోనే అందుబాటులోకి వచ్చిన ఈ హాకా రైతు సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర నిర్వాహకులకు, కొట్టే భవాని రాజేందర్ ను ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి నాయకులు ఆకుల మహేందర్ గోపు నారాయణరెడ్డి చొప్పరి రాజయ్య ముదిరాజ్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

అక్టోబర్ దాటినా చెరువుల్లోకి రాని చేప పిల్లలు

మత్స్యకారుల ఆందోళన

రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:



అక్టోబర్ దాటిన చెరువుల్లో కి రాను చేప పిల్లలు మధ్య మానేరు నిర్వాసిత మత్స్యకారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా జూలై–ఆగస్టులో చెరువుల్లోకి వదలాల్సిన ఉచిత చేప పిల్లలు, అక్టోబర్ మాసం వచ్చినా ఇప్పటివరకు వదలకపోవడంతో మత్స్యకారుల జీవనాధారం అగమ్యగోచరంగా మారింది. మధ్య మానేరు రిజర్వాయర్లో గత 6 నెలలుగా చేపల వేట పూర్తిగా తగ్గిపోయింది. రోజంతా కష్టపడినా రూ. 100 నుండి రూ. 200 కూడా గిట్టుబాటు కావడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. డ్యాములు, చెరువుల్లో చేపలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సకాలంలో చేప పిల్లలు వదలకపోతే అవి పెరగవని, చలికాలం రావడంతో మేత లేక చనిపోయే ప్రమాదం ఉందని, దీనివల్ల వచ్చే ఏడాది కూడా చేపలు దొరకవని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన అన్ని చెరువుల్లోకి చేప పిల్లలు వదలాలని, ఆలస్యానికి అదనంగా చేప పిల్లలు వదలడంతో పాటు, చేపలు లేని ఈ కాలంలో మత్స్యకారులకు జీవన భృతి కల్పించాలని మత్స్య కార్మికులు డిమాండ్ చేశారు. తునికి నరేష్ ముదిరాజ్ జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి మధ్యమానేరు నిర్వాసిత మత్స్యకారుడు

గంభీరావుపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నల్ల రాజ్ కుమార్ నియామకం


గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నల్ల రాజకుమార్ ను నియమిస్తున్నట్టు గురువారం రోజున జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆదేశాలతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఉత్తర్వులు జారీ చేశారు తన నియమాకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు, కటకం మృత్యుంజయం జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంధీబాబు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజ్ కుమార్ పేర్కొన్నారు అలాగేపట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను అందర్నీ కలుపుకొని ముందుకు నడుస్తానని తనకు పార్టీ నాయకులు కార్యకర్తలు సహకరించాలని కోరారు,

మాజీ సొసైటీ డైరెక్టర్ తండ్రి మృతి పట్ల మాజీ జెడ్పీటీసీ సంతాపం

కామారెడ్డి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాదోమకొండ సొసైటీ మాజీ డైరెక్టర్ తండ్రి మృతి పట్ల దోమకొండ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ వైస్ ఎంపీపీ పుట్ట బాపిరెడ్డి, దోమకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి: హరి ప్రసాద్



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాలను పూర్తిగా కరువు మండలాలుగా మొత్తంగా జిల్లాను కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించి జిల్లాలోని రైతులను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు తను మాట్లాడుతు ప్రభుత్వం కేవలం జిల్లాలోని మూడు మండలాలు కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, మరియు హుజురాబాద్. మండలాలనే కరువు జాబితాలో చేర్చడం శోచనయం ఎందుకంటే జిల్లాలోని మిగతా మండలాల రైతులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినాడు ఇప్పటికైన ప్రభుత్వం నష్టం, వర్షాభావ, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని కోరారు

విద్యుత్తును పొదుపుగా వాడలి

-అన్నదాతలు, వినియోగదారులు విద్యుత్తు విషయంలో సహకరించాలి

-రైతులు ఆరుతడి పంటలు సాగు చేయడం అందరికీ శ్రేయస్కరం

-మెదక్‌లో జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 29 అక్టోబర్



మెదక్ జిల్లాలో అన్నదాతలు, గృహ విద్యుత్తు వినియోగదారులు విద్యుత్తు పొదుపుగా వాడుకోవాలని...ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవడం ఎంతో శ్రేయస్కరమని ఈ విషయంలో తమ శాఖకు సహకరించాలని మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) నారాయణ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం విద్యుత్ వినియోగంపై ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గృహవిద్యుత్తుకు సంబంధించి వినియోగం ఎంతగానో పెరిగిందని...అయినప్పటికీ డిమాండ్?కు సరిపడా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ఈ విషయంలో ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపడుతూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్?ఈ నారాయణ నాయక్? పేర్కొన్నారు. అలాగే రైతులు ప్రస్తుతం పంటలు నూర్పిళ్ళు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మేరకు ఈ సీజన్‌లో వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయడం వల్ల విద్యుత్తు వినియోగం తక్కువగా ఉంటుందని దీనివల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని వివరించారు. ప్రస్తుతం విద్యుత్తు విషయంలో ఉన్న ఇబ్బందులతో పాటు ముస్ముందు వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అన్నదాతలు ఆరుతడి పంటలు వేసి విద్యుత్తు శాఖకు సహకరించాలని ఎస్ఈ నారాయణ నాయక్ అన్నదాతలకు విన్నవించారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లాలో తమ శాఖ ఆధ్వర్యంలో సదస్సులను సైతం నిర్వహించి రైతులకు ముస్ముందు విద్యుత్తుకు సంబంధించి ఏర్పడే పరిస్థితులను వివరించడం జరుగుతోందన్నారు. రైతులు తమ శాఖకు సహకరించి ఆరుతడి పంటలను వేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు.. ప్రస్తుతం ఇళ్ళల్లో, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లను అవసరం మేరకే వినియోగించుకోవాలని... విద్యుత్తును వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవడం ఎంతో అవసరమని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం విద్యుత్తు వినియోగం పెరిగినప్పటికీ సరిపడా సరఫరా చేస్తున్నామని...ముస్ముందు కూడా రైతులు, వినియోగదారుల సహకారంతో ఇబ్బందులు లేని నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించామని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్ కోరారు. ప్రస్తుతం జిల్లాలో విద్యుత్తు సబ్‌స్టేషన్లతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకోవడం, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్తు తీగలు, ఫ్యూజ్‌లు, ఎర్తింగ్ వైర్లను సరిచేయడం జరుగుతుందన్నారు. అలాగే తమ శాఖ సిబ్బంది విద్యుత్తు వినియోగదారులకు ఎలాంటి అవసరమున్నా వెంటనే సరి చేస్తున్నారని...రైతులు, ఇతర విద్యుత్తు వినియోగదారులు తమ శాఖ అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆరు నెలలుగా ముగ్గురు అధ్యాపకుల కొరత..

-విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేదెలా

-షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఈడీపీ విద్యార్థుల ఆవేదన

-మూడు కీలక సబ్జెక్టులకు బోధకులు కరువు.. పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్

-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(తెలంగాణపత్రిక)



రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్య అభ్యసించాలనే పేద విద్యార్థుల ఆశలకు అధ్యాపకుల కొరత ఆటంకంగా మారుతోంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఈడీపీ (బీఎస్సీ ఫార్మాస్యూటికల్స్ మాన్యుఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ) కోర్సు చదువుతున్న విద్యార్థులు గత ఆరు నెలలుగా పూర్తిస్థాయి బోధన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు కీలక సబ్జెక్టులకు అధ్యాపకులు లేకపోవడంతో నవంబర్ 11 నుంచి ప్రారంభం కానున్న సెమిస్టర్ పరీక్షలను ఎలా రాయాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూడు సబ్జెక్టులకు అధ్యాపకులు కరువు

కళాశాలలో ఈ ఏడాది ప్రారంభమైన ఏఈడీపీ కోర్సులో 15 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే జీఎంపీ, ఈహెచ్ఎస్, పీపీ సబ్జెక్టులకు అధ్యాపకులు లేకపోవడంతో ఇంగ్లిష్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు మాత్రమే బోధన జరుగుతోందని విద్యార్థులు తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. అడ్మిషన్ కోసం రూ.12,700 ఫీజు చెల్లించినప్పటికీ, అవసరమైన బోధన అందకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

పరీక్షలు వాయిదా వేయాలి

పరీక్షలు సమీపిస్తున్నా సిలబస్‌పై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడంతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. తక్షణమే గెస్ట్ ఫ్యాకల్టీని నియమించి బోధన ప్రారంభించాలని, పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం కల్పించేలా సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయొద్దు ఆకాష్ నాయక్

విద్యార్థుల సమస్యలను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు నెలలుగా అధ్యాపకుల కొరత కొనసాగుతున్నా అధికారులు స్పందించక పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం, విద్యార్థులకు అవసరమైన బోధన కల్పించడంపై దృష్టి సారించాలని కోరారు. జీఎంపీ, ఈహెచ్ఎస్, పీపీ సబ్జెక్టులకు వెంటనే అధ్యాపకులను నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించాలి

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలని ఆకాష్ నాయక్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న తరహాలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనూ నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అధ్యాపకులను నియమిస్తారా విద్యార్థుల విజ్ఞప్తి మేరకు పరీక్షల వాయిదాపై నిర్ణయం తీసుకుంటారా అనేది వేచి చూడాల్సి ఉంది.

గిరిజనులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

-జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి ,అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గిరిజనులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని జగదాంబ తండాలో ఉన్న సేవాలాల్ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం స్కూల్ తండాలో పర్యటించి, స్థానిక గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనులు తమ హక్కులు, చట్టాలు, న్యాయపరమైన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టపరమైన మార్గాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించి, చట్టప్రకారం న్యాయం పొందాలని సూచించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలపై ఆరా

అనంతరం స్కూల్ తండాలోని పాఠశాలను సందర్శించిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, పాఠశాలలో వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులు గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించి, వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ ఉమలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, సంబంధిత జిల్లా అధికారులు, సర్పంచులు, స్థానిక గిరిజనులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం

పాపన్నపేట, అక్టోబర్ 29:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామానికి చెందిన ముమ్మని బాలయ్య అకాల మరణం పట్ల బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు తనవంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు.బాలయ్య మరణంతో బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తోడుగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్లాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కానాపురం లింగంగౌడ్, కొంపల్లి కిష్టయ్య, ముమ్మని బాగయ్య, ముమ్మని నర్సింలు, చాకలి కుమార్, షెగ్గారి నర్సింలు, షెగ్గారి రమేష్‌గౌడ్, సీతానగరం నరేష్, చీకోటి ఎల్లప్పతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

చైర్‌పర్సన్ భర్త గో బ్యాక్

-బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆగ్రహం

కామారెడ్డి అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి ఆధ్వర్యంలో గురువారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ "బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో అధికారులు విఫలమయ్యారన్నారు. పండగకు ముందు వార్డుల్లో తిరిగినా సెల్ ఫోన్ లైట్ల వెలుతురులో బతుకమ్మ నిమజ్జనం చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో సమస్యలు తీవ్రంగా ఉన్నా రెండు నెలలుగా కౌన్సిల్ సమావేశం పెట్టడం లేదని, వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వార్డుల్లో గుంతల పూడికకు మూడు నెలల క్రితమే కలెక్టర్ రూ.28 లక్షలు మంజూరు చేసినా పనులు చేయలేదని, ఆ డబ్బులు ఏమయ్యాయి కరప్షన్, కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ పనులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. వినాయక చవితి, దసరా సమయంలో చెరువు వద్ద మిగిలిన స్ట్రాప్ ఏమైంది దాదాపు 800 వినాయకులు, 300 దుర్గామాత విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఆ స్ట్రాప్‌ను కొందరు అమ్ముకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాలకవర్గం ఏర్పడి 7 నెలలైనా 49 వార్డుల్లో కనీసం రూ.50 వేల పనులు కూడా కాలేదని, వార్డుకు రూ.6



లక్షల చొప్పున ఇవ్వాలని గత కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానం చేసినా ఇవ్వడం లేదన్నారు. 16వ వార్డులో మున్సిపల్ స్థలంలో అక్రమ నిర్మాణం జరుగుతోందని, గత కౌన్సిల్‌లోనే దాన్ని నిలిపివేశామని, ఇప్పుడు ఆపేందుకు వెళ్తే అధికార పార్టీ నేతలు అడ్డుకుని కమిషనర్, టీపీఓలను బెదిరిస్తున్నారని, వారు ఆరోపించారు.

సకల సదుపాయాలకు నిలయం... సర్కారు బడి

-ప్రభుత్వ సౌకర్యాలతో విద్యార్థుల్లో పెరుగుతున్న ఆత్మగౌరవం

-కౌన్సిలర్ ధూమ్ మధు

-న్యూ అర్బన్ కాలనీ స్కూల్లో షూల పంపిణీ

వేములవాడ, అక్టోబర్, 29,తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అందించిన ఉచిత షూలను కౌన్సిలర్ ధూమ్ మధు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ధూమ్ మధు మాట్లాడుతూ నాడు సర్కార్ బడుల్లో చదివిన వారే నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, బడి అంటేనే భవిష్యత్తుకు బాటలు వేసే గుడి అని పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అనే ఆలోచన నుండి తల్లిదండ్రులు బయటకు



రావాలని, నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి సకల సదుపాయాలతో, ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ విద్య, కంప్యూటర్ ల్యాబ్ లు, ప్రొజెక్టర్లతో అందిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, టై, బెల్ట్, బూట్లు, ఉపకార వేతనాలు ఉచితంగా అందిస్తోందని, రోజు మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు గుడ్లు, బెల్లం పల్లి పట్టీలు, రాగి జావా ద్వారా పిల్లల ఆరోగ్య ఎదుగుదలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు పెద్ద ఆట స్థలాలు ఉండడం వల్ల పిల్లల శారీరక, మానసిక వికాసానికి, క్రీడల్లో రాణించడానికి దోహదపడుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో విద్యార్థుల్లో న్యూనతాభావం తగ్గి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పరి భాస్కర్, మానుపాటి పర్శరాములు, నరవేణి శేఖర్, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి టీచర్లు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

కామారెడ్డి ,అక్టోబర్ 29 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకర మని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ జిల్లాగా నిలిచిందని తెలిపారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో



పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక సేవలు పొందేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా ఆధార్ సేవలు అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తరపున ప్రత్యేక అధికారి కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సీబా రాణి, ఈడియం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాగాంధారి మండలంలో పర్యటించిన ఆయన సేవాలాల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లోని సమస్యలు, తండాల అభివృద్ధి, గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం వివిధ



తండాల్లో పర్యటించి, స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి



అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీపీఓ మురళి, సీఈఓ చందర్ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ లో జిల్లా కలెక్టర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 29:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ రేపు నల్గొండ జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ పట్టణానికి విచ్చేయనున్న నేపథ్యంలో జరగనున్న ఆ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను ఆర్డీవో తో కలిసి మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. సమావేశానికి వచ్చే అధికారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, ఎంపీటీవో, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణ రెడ్డి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29:

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం, అందుకుతండా గ్రామనికి చెందిన అజ్మీర మంగమ్మ - రామ్ నాయక్ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.. అదే విధంగా రేగొండ మండలం, దమ్మన్నపేట గ్రామ వాస్తవ్యులు గంజి రాజేశ్వరి - భద్రయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల పోషణకు 'తొలి ముద్ద'



బొంరాస్ పేట్ (అక్టోబర్ 29) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మండల కేంద్రంలోనీ టేకులగడ్డ తండాలో అంగన్‌వాడీ చిన్నారులకు 'తొలి ముద్ద' పథకం ద్వారా ఉదయం అల్పాహారం అందించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి, వారి శారీరక ఎదుగుదలకు తోడ్పడటమే ఈ పథకం లక్ష్యం. చిన్న వయసు నుంచే పోషకాహారం అందించడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని ఈ కార్యక్రమం ప్రాధాన్యతను చాటుతోంది. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చనిపోయిన కుటుంబాలకు గండ్ర ఆత్మీయ పరామర్శ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం,కనిపర్తి గ్రామనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మోహన్ మాతృమూర్తి కీ.శే తీగల రాజక్క అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్ళి,వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.. అదే విదంగా ఇదే గ్రామానికి చెందిన కీ.శే శ్రీపతి భాగ్యమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రేపాకపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే చిలగాని మొగిళి మరణించగా వారి ఇంటికి వెళ్ళి, వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య క్రమం లొ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థిక సాయం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29



చిన్న శంకరంపేట మండలం మీర్జాపల్లి గ్రామానికి చెందిన నెరల్లా లక్ష్మి అకాల మరణం పట్ల బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు తన వంతు సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి ఈ ఆర్థిక సాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి తిరుపతిరెడ్డి సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నిరుపేద మృతురాలి కుటుంబానికి హరీశ్‌రావు ఆర్థిక సాయం

-అలీమా కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత



సంగుపూరు, అక్టోబరు 29(తెలంగాణ పత్రిక);

నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు మృతి చెందింది. మృతురాలి కుటుంబానికి అండగా నిలిచేందుకు మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆర్థిక సహాయం అందించారు. సంగుపూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన దూదేకుల అలీమా (70) కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతోంది. మూడు రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. అలీమా మృతి విషయాన్ని గ్రామ సర్పంచి మాయోజు పద్మ, బీఆర్ఎస్ నాయకులు బూసి రెడ్డి నరోత్తమ రెడ్డి, మాయోజు బుచ్చి వీరయ్య హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన హరీశ్ రావు తన వ్యక్తిగత సహాయకుడి ద్వారా మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన హరీశ్‌రావుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుచ్చి వీరయ్య, వెంకట కృష్ణారెడ్డి, పెద్ద కిష్టయ్య, చిన్న కిష్టయ్య, బందారం సతీష్, వెంకటేష్, పిల్లి అశోక్, లక్ష్మణ్, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని సముద్ర లింగాపూర్, గోరంటాల ,గజ సింగవరం ,మల్లు పల్లె, లక్ష్మీపూర్ ,దామన్నపేట గ్రామాల్లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ హమీద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినిచేసుకుని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. మధ్యలోని దళారులు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలన్నీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వేశాల వెంకటి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ రావు,పర్శ హన్మాండ్లు , వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ మేడ భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచులు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

మొగిలి రహదారి కి మోక్షం

-రూ.5.90 కోట్లతో బీటీ రోడ్డు పనులకు:
-ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శంకుస్థాపన



తానూర్:29అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని మొగిలి నుంచి తానూర్ వరకు రూ.5.90 కోట్ల ఎంఆర్ఆర్ గ్రాంట్‌తో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. మండలంలో సాగునీటి సమస్య పరిష్కారానికి 28వ ప్యాకేజీ పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. మొగిలి నుంచి జొలా-కె మీదుగా కళ్యాణి రహదారి పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ మండలంలోని ఆయా గ్రామ సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 29

ఓదెల మండలంలోని గుండ్లపల్లి కనగర్తి మడక ఓదెల కొమిర భీమరపల్లి జీలకుంట గ్రామాలలో సొసైటీ మరియు ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు వరి ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ఓదెల మండలంలో ఐకేపీ సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు నిబంధనలను పాటించాలని సూచించారు. అంతేకాకుండా సూపర్ ఎలి నీనో కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకు అటు



గంట ఉన్నాయని ఈ నేపథ్యంలో రైతులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు యాసంగిలో వరిసాకు బదులు తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న వేరుశనగ వంటి ప్రత్యన్నయ్య పంటలు సాగులు చేసుకోవాలని పిలుపునిచ్చారు అంతేకాదు రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధర పెట్టినట్టయితే అమ్ముకోవచ్చని తెలిపారు ప్రభుత్వం బోనస్తో కలిపి 2961 మద్దతుర లభిస్తుందని ఈ ధర కంటే 3200 3300 కనుక ప్రైవేట్ వ్యాపారులు పెట్టినట్టయితే రైతులంతా అమ్ముకోవచ్చని అన్నారు . నీరు సమృద్ధిగా ఉన్నదని వరి పంట వేసుకుంటే రైతులకు తీవ్రమైన నష్టం ఏర్పడుతుందని రైతులంతా సహకరించాలని అన్నారు అంతే కాకుండా . కరెంటు కొరత ఉంటదని కొంతమంది తప్పుడు ప్రచారం



చేస్తున్నారని తప్పకుండా నాణ్యమైన కరెంటు తొమ్మిది గంటలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులంతా నమ్మకంతో ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సింగిల్ విండో సీఈవో అంజిరెడ్డి ఏపిఎం సంపత్ మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచులు పుప్పాల పుష్ప శంకర్ చొప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ ఆవాల ప్రసాద్ ఉప సర్పంచ్ చెల్లా చక్రవర్తి కనకిరెడ్డి సతీష్ అంబాల సారమ్మ కొమురయ్య ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ గౌడ్ గోలి లింగారెడ్డి ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి రంగు మల్లేష్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు ఆకుల మహేందర్ గోపు నారాయణరెడ్డి చొప్పరి రాజయ్య ముదిరాజ్ కట్కూరు సమ్మిరెడ్డి రాగి రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ ఐవీ నివారణలో అందరం భాగస్వాములు కావాలి

కామారెడ్డి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమాజంలోని హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టే దిశగా ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని కామారెడ్డిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్ అన్నారు. వై ఆర్ జి కేర్ సంస్థ, లింక్ వర్కర్ స్కీం నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో పిహెచ్సి రాజంపేట వారి సహకారంతో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. ఎయిడ్స్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు గురించి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.



కార్యక్రమంలో జిల్లా లింకు వర్కర్స్ స్కీం ప్రోగ్రాం అధికారి గర్దాస్ సుధాకర్ మాట్లాడుతూ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు ప్రస్తుతము 95: 95 : 95 మాస్ మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష ప్రోగ్రాంలో భాగంగా ప్రతి ఒక్కరు వారి వారి హెచ్ఐవి స్థాయిని తెలుసుకొని హెచ్ఐవి లేని గ్రామంగా ఉండుటకు ప్రతి ఒక్కరు కూడా హెచ్ఐవి నియంత్రణలో పాలి భాగస్తులు కావాలని అదే కాకుండా హెచ్ఐవి వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి సానుకూలంగా మనతోపాటు వారు కూడా సమాజంలో స్వేచ్ఛగా జీవించడానికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ గురువారం రాజంపేట గ్రామంలో ఆరోగ్య, హెచ్ఐవి నిర్ధారణ పరీక్షా శిబిరం ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరంలో 103 మందికి రక్త పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శిక్షకుడు చలపతి చారి, బిక్కనూర్ డాక్టర్ యామిమా, రాజంపేట వైద్యులు డాక్టర్ విజయ మహాలక్ష్మి, పర్యవేక్షకుడు మంజూర్, ఫార్మసిస్ట్ పద్మ, ఇందిరా, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, పర్యవేక్షకుడు మల్లికార్జున్, లింక్ వర్కర్లు వరలక్ష్మి, సుకన్య పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-చందుర్తి మండలం మూడపెల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం పనుల పరిశీలన

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

జిల్లాలో చందుర్తి మండలం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.
చందుర్తి మండలం మూడపెల్లిలో టీ జీ ఈ డబ్ల్యూ ఐ డీ సీ ఆధ్వర్యంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఆవరణలో నిర్మాణ పనులు



కొనసాగుతుండగా, క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాలు నిర్మాణానికి శ్రీకారం



చుట్టిందని తెలిపారు. అధికారులు ప్రణాళిక ప్రకారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ రామకృష్ణ, తహసీల్దార్ భూపతి, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చారకొండ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

-వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడాలి.. విద్యుత్ వినియోగంలోనూ జాగ్రత్తలు పాటించాలి
-గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 29:

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, నీటి వినియోగం, విద్యుత్ పొదుపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.

నీటిని పొదుపుగా వినియోగించాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి వినియోగం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించేలా సర్పంచులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారునీటితో పాటు విద్యుత్‌ను కూడా పొదుపుగా వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరం లేని సమయంలో విద్యుత్ దీపాలు, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయడం ద్వారా విద్యుత్ ఆదా చేయవచ్చని ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి పనులు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు



తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.సర్వసభ్య సమావేశాల ద్వారా గ్రామాల సమస్యలను చర్చించి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించాలని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు

-పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటు హక్కు నమోదు ప్రక్రియ

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 29) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. కొడంగల్ మాజీ శాసనసభ్యుడు పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బోట్లవానితండా, తుంకిమెట్ల, మెట్లకుంట గ్రామాలకు చెందిన నాయకులు ఆన్‌లైన్‌లో



దరఖాస్తు చేసుకుని, సంబంధిత పత్రాలను కార్యాలయంలో జీపీఓ వెంకట్ రాములుకు సమర్పించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన నమోదు ప్రక్రియలో భాగంగా నాయకులు తమ దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్, మల్లేష్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైందని, అర్హులైన పట్టభద్రులు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవడం అవసరమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని, నిర్ణీత ప్రక్రియ ప్రకారం తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని వారు కోరారు. పట్టభద్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు నమోదుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్, మల్లేష్ గౌడ్, రవి గౌడ్, నెహ్రూ నాయక్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఖాజాపూర్ తండాలో సేవా కార్యక్రమాల క్షేత్రస్థాయి పరిశీలన

-"మన ఊరు -- మన బాధ్యత" నినాదంతో ముందుకు సాగుతున్న ఫౌండేషన్ సేవలపై అధికారుల హర్షం

మెదక్‌జిల్లాచిన్నశంకరంపేట,అక్టోబర్29(తెలంగాణ పత్రిక):

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సానీక్ష ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను జిల్లా యువజన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఏడుగురు జిల్లా యువజన అధికారులు, మెదక్ జిల్లాకు చెందిన మరో అధికారి కలిపి మొత్తం ఎనిమిది మంది అధికారులు శంకరంపేట (ఆర్) మండలం ఖాజాపూర్ తండాను సందర్శించారు.

విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

"మన ఊరు -- మన బాధ్యత" అనే నినాదంతో సానీక్ష ఫౌండేషన్ నిర్వహిస్తున్న విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్



వ్యవస్థాపక అధ్యక్షుడు ధనావత్ శివతో పాటు సభ్యులతో ముఖాముఖి చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు, వాటి అమలు విధానం, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అనుభవాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను కేస్ స్టడీగా పరిశీలించి, సేవా కార్యక్రమాల నిర్వహణపై హర్షం వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు సమన్వయం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అధికారులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సానీక్ష ఫౌండేషన్‌తో కలిసి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి, ఎక్కువ మంది ప్రజలకు



ప్రయోజనం చేకూర్చేలా సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీహార్‌లోని నలందాకు చెందిన తుషారా, నబరంగ్‌పూర్‌కు చెందిన హిమాన్షు, గుజరాత్‌లోని మెహసాణాకు చెందిన భాగ్యశ్రీ, గుజరాత్‌కు చెందిన శైలేష్, అభిషేక్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆదిత్య, కేరళకు చెందిన జస్టిన్ తదితర జిల్లా యువజన అధికారులు పాల్గొన్నారు. ఈ పర్యటనను మెదక్ జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సమన్వయం చేశారు. కామారెడ్డికి చెందిన ఐ.యస్.ర్.డి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజేందర్ రవి, సానీక్ష ఫౌండేషన్ సభ్యులు పేలాచ్, నవీన్, కుమార్, సాయి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఘనపూర్ మండలంలో రూ.1.49 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్, 29

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని ఘనపూర్ మండలంలో పలు గ్రామాల్లో రూ.1.49 కోట్లతో చేపట్టనున్న మహిళా సమైక్య భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డి పల్లె, బుర్రకాయల గూడెం, చెల్పూర్ గ్రామాలలో మహిళా సమైక్య భవనం శంకుస్థాపనలు చేయడం జరిగింది మరియు గాంధీనగర్, ఘనపూర్, చెల్పూర్ గ్రామాలలో అంగన్వాడి భవనం నిర్మాణ




పనులకు శంకుస్థాపన చేశాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవసరాలకు తగినటు వంటి గ్రామపంచాయతీ భవనాలు మరియు అంగన్వాడి అలాగే గ్రామ సమైక్య భవనాలకు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సమైక్య భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం సాగుకు ఎకరాకు రూ.19 వేల ఆర్థిక సాయం!

-వేసవిలో గడ్డి కొరత నివారణకు ఉపాధి హామీ పథకం ద్వారా అవకాశం

సూర్యాపేట , అక్టోబరు 29 (తెలంగాణ పత్రిక):

పశువులను కలిగి ఉన్న రైతులకు పశుగ్రాసం సాగు చేసుకునేందుకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తోందని చిలుకూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ కొండేటి వీరారెడ్డి తెలిపారు. రానున్న వేసవిలో పశుగ్రాస కొరతను నివారించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకానికి ఎకరాకు సుమారు రూ.19 వేల



వరకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పశువుల పెంపకంపై ఆధారపడిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశు గ్రాసాన్ని ముందుగానే సాగు చేసుకోవడం ద్వారా వేసవిలో పశువులకు పచ్చిమేత కొరత లేకుండా చూడవచ్చని తెలిపారు. పశువులకు నాణ్యమైన పచ్చిమేత అందించడం వల్ల వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. అర్హత కలిగిన రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి పశుగ్రాస సాగుకు సంబంధించిన వివరాలు, దరఖాస్తు విధానం తెలుసుకోవాలని డాక్టర్ కొండేటి వీరారెడ్డి సూచించారు.

రహదారులపై ధాన్యం కుప్పలను పోస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..

-అక్రమ ఇసుక రవాణాపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం..

-విలేకరుల సమావేశంలో మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29

రోడ్డుపై దాన్యం పోసిన కారణంగా బైకు అదుపుతప్పి ఒక వ్యక్తి తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో హన్మకొండలోని శ్రీనివాస ఫినాకిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనను ఎస్ఐ ముప్పు సురేష్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి కాలువ సమీపంలో గల ప్రధాన రహదారిపై గిరవేణి కొమురయ్య ధాన్యం కుప్పను ఉంచడంతో అక్టోబర్ 22న రాత్రి సుమారు 9:30 గంటలకు మోటార్ సైకిల్ పై వెళ్తున్న బాషిక మహేందర్ ప్రమా



దానికి గురై తలకు, చెంపకు, కంటికి తీవ్ర గాయాల పాలు కావడంతో ఆయనను హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. బాధితుడు భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి చట్ట పరమైన చర్యలను చేపట్టామన్నారు. అదేవిధంగా గురువారం మండలంలోని మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన గల బ్రిడ్జి వద్ద, రంగాపూర్ బస్ స్టాప్ వద్ద, పాత ఇస్సిపేట చర్చి వద్ద తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను గుర్తించి, తనిఖీ చేయగా.. పోతుగల్ వాగు, కలికోటపల్లి వాగు, మొగుళ్లపల్లి వాగుల నుంచి ఇసుకను తరలిస్తున్న 3 డ్రైవర్ల వద్ద రవాణా అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు లేకపోవడంతో వారిపై కేసులు నమోదు చేసి, ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రహదా రులపై వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే విధం గా ధాన్యం కుప్పలు లేదా ఇతర వస్తువులను ఉంచరా దని, ప్రమాదాలకు గురయ్యే విధంగా రహదారులపై ధాన్యం కుప్పలను పోస్తే చట్టపరమైన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. అనుమతి పత్రాలు లేకుం డా అక్రమంగా ఇసుకను రవాణా చేయవద్దని, అక్రమ ఇసుక రవాణాను పెంచి పోషిస్తున్న ఇసుక మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజ లు రహదారి నియమాలు పాటిస్తూ..చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి పోలీసులకు సహక రించాలని ఎస్ఐ ముప్పు సురేష్ ప్రజలకు సూచిం చారు.

దమ్మన్నపేట పాఠశాలలో మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు మండలం లోని దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బోయన్నగారి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త విజయ ఏఎన్ఎం రాజేశ్వరి లు విద్యార్థులకు మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత, ఒత్తిడిని అధిగమించే మార్గాలు, సానుకూల ఆలోచనలు అలవర్చుకోవడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులందరితో మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తాడూరి సంపత్ కుమార్ మారేపల్లి రాజు గుడికాడి కొమరయ్య శనిగరం నారాయణ అజ్మీర కవిత జడల విజయశ్రీ లు వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించాలి

-విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలి


-డిబిఎన్ఏ జిల్లా కార్యదర్శి జోగు శంకర్



యాచారం అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):-

యాచారం మండలం పరిధిలోని మాల్ బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించి విద్యార్థులు,ఉద్యోగులు,ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని డీబీఎస్ఏ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు శంకర్ డిమాండ్ చేశారు. బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,బస్సుల కోసం రోడ్లపై నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ నిరుపయోగంగా మారి ప్రైవేటు వ్యక్తుల పార్కింగ్‌కు ఉపయోగపడుతుండటం బాధాకరమన్నారు.విద్యార్థుల కష్టాలు ఆర్టీసీ అధికారులకు కనిపించడం లేదా ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మౌనం వీడాలని ఆయన ప్రశ్నించారు.వెంటనే స్పందించి మాల్ బస్టాండ్‌ను పునరుద్ధరించాలని,ప్రైవేటు పార్కింగ్‌ను తొలగించి విద్యార్థులు, ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే,విద్యార్థుల ప్రజల పక్షాన డీబీఎస్ఏ ఉద్యమిస్తుందని జోగు శంకర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొట్టు నరేందర్,సుగూరి మధుసూదన్ పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శనం చేసుకున్న అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్



జగిత్యాల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ సందర్శించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువతో సన్మానం చేశారు. డి.ఎఫ్.ఓ వెంట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ అటవీ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

మంగపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ మనన్ భట్

-సైబర్ నేరాలు, గంజాయి కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

-డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి





ములుగు, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక): ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్‌ను ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఏఎస్పీ సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు వాహనాల తనిఖీలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారుల బాధ్యతలు కీలకమని పేర్కొంటూ, వారికి కేటాయించిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా ఏర్పాటు చేయాలని, గ్రామాల్లోకి గంజాయిని ఎవరు తీసుకువస్తున్నారు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నవారు ఎవరనే విషయాలపై సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వారి ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మంచి పనితీరు కనబరుస్తూ ప్రజలకు సేవలందిస్తున్న, నేరాల నియంత్రణలో ప్రతిభ చూపుతున్న పోలీసు సిబ్బందిని ఏఎస్పీ మనన్ భట్ అభినందించారు. ఈ తనిఖీల్లో ఏటూరునాగారం సీఐతో పాటు మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి, ఎస్సై శ్రీకాంత్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దమ్మపేట గురుకుల కళాశాలకు ఏడు కంప్యూటర్ల అందజేత

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ సౌకర్యాలు



తెలంగాణ పత్రిక దమ్మపేట, అక్టోబర్ 29

దమ్మపేట గిరిజన గురుకుల కళాశాలలో విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ సౌకర్యాలు కల్పించేందుకు ఇన్ఫోసిస్ సంస్థ తరఫున ఏడు కంప్యూటర్లను ఉచితంగా అందజేశారు. భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఈ కంప్యూటర్లను కళాశాలకు అందించారు. ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకొని ఆన్‌లైన్ తరగతుల ద్వారా జేఈఈ ప్రవేశ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సీతారాం, తహసీల్దార్ మద్దినేని మురళి, మండల అధికారులు, పర్వతనేని ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సారగట్ల మైసమ్మ దేవాలయ నూతన చైర్మన్‌గా బొడ్డు గణేష్ ప్రమాణ స్వీకారం


-ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం.. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 29:

నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని సారగట్ల మైసమ్మ దేవాలయ నూతన చైర్మన్‌గా తుర కలపల్లి గ్రామానికి చెందిన బొడ్డు గణేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.సారగట్ల మైసమ్మ ఆలయ వైస్ చైర్మన్ గా బాధగొని వెంకటయ్య, కోశాధికారిగా జమ్ముల నాగేష్ ను నియమించారు. మండలంలోని వివిధ గ్రామా నుంచి సారగట్ల మైసమ్మ కమిటీ మెంబర్స్ గా ఎన్నుకున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమా ణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఎంఆర్ఓ ఉమా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అభివృ ద్ధికి ప్రభుత్వం కృషిలి ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ సారగట్ల మైసమ్మ అమ్మవారు మహిమాన్వితమైన దేవతగా భక్తుల పూజ లు అందుకుంటున్నారని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్



ప్రభుత్వం కృషి చేస్తోం దని తెలిపారు. త్వరలోనే ఆలయ పరిసరాల్లో రెండు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరు చేయించేందుకు, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, సభ్యులు పదవులను అలంకారప్రాయంగా భావించకుండా, అంకితభావంతో పనిచేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రెండేళ్ల పదవీకాలంలో ఆల యాన్ని దశలవారీగా అభివృద్ధి చేసేందుకు సమష్టిగా పనిచేయాలని కోరారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ప్రాంగణా న్ని మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని అన్నారు. వైభవంగా మైసమ్మ జాతర నిర్వహిస్తాం: చైర్మన్ బొడ్డు గణేష్ నూతన చైర్మన్ బొడ్డు గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవం



తంగా నిర్వహిస్తానని తెలిపారు. సారగట్ల మైసమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆలయ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తా నని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, జాతర నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌక ర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ నూతన పాలకవర్గం పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో చంద్రాయన్‌పల్లి సర్పంచ్ చిలికేశ్వరం శం కర్, తురకలపల్లి సర్పంచ్ సహదేవ్, అప్పారెడ్డిపల్లి సర్పంచ్ సురేష్, కమల్‌పూర్ సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీముడు, మాజీ మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆరుతడి పంటల సాగుకు రైతులు మగ్గుచూపాలి

-పోతంగల్ మండల వ్యవసాయ అధికారిని నిషిత.

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి -- మండల వ్యవసాయ అధికారిని నిషిత పిలుపునిచ్చారు. పోతంగల్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, నీటి ఎద్దడి, భూగర్భ జలాల మట్టం తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నిషిత మాట్లాడుతూ... రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరికి బదులుగా జొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, శనగ తదితర తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.



స్థానిక నేలలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన ఈ పంటల సాగుతో నీటిని ఆదా చేయడంతో పాటు, మార్కెట్‌లో మంచి ధరలు లభించే అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, ఈ యాసంగి సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు.సాగునీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి వరద పద్ధతిలో నీరు పెట్టడం తగ్గించి, తుంపర సేద్యం, బిందు సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏఈఈ రాజేష్ మాట్లాడుతూ... వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సంబంధిత అంశాలపై వివరించారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, అందుబాటులో ఉన్న విద్యుత్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కందివనం కాలుష్యంపై అధికారుల దృష్టి

-ఓం శివశక్తి ఐరన్ పరిశ్రమను పరిశీలించిన కాలుష్య నియంత్రణ శాఖ అధికారిణి దివ్య

-రెండు రోజులుగా గ్రామస్తుల ఆందోళన.. సమస్య పరిష్కారానికి హామీ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా,షాద్‌నగర్ కందివనం గ్రామంలో పారిశ్రామిక కాలుష్య సమస్యపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఓం శివశక్తి ఐరన్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ రెండు రోజులుగా కంపెనీ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించి, కాలుష్య నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల ఆందోళన, వార్తా కథనాల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టారు. గురువారం ఉదయం షాద్‌నగర్ ఆర్డీఓ సరిత గ్రామాన్ని



సందర్శించి పరిస్థితులను పరిశీలించగా, తాజాగా కాలుష్య నియంత్రణ శాఖ అధికారిణి దివ్య పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కాలుష్యానికి శాశ్వత పరిష్కారం చూపాలి

పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు అధికారిణి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారిణి దివ్య త్వరలోనే



సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. రెండు రోజులుగా కొనసాగుతున్న గ్రామస్తుల ఆందోళన నేపథ్యంలో కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు పరిశ్రమను సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారు? గ్రామస్తులకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభిస్తుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయించాలి

-ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి

-ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన బోయినపల్లి, ఇల్లంతకుంట అధికారులకు అభినందనలు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారీగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 6,465 ఇండ్లకు ముగ్గు పోశామని, 5,479 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4, 858 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,585



స్లాబ్ లెవెల్ లో, 3,934 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరితగతిన నిర్మాణ ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూరు అయిన ఇండ్ల పై ఆరా తీసి..వాటి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎంపీడీఓ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని సూచించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని వెల్లడించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమావేశమై వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా వివరించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఇండ్ల నిర్మాణాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన బోయినపల్లి, ఇల్లంతకుంట మండలాల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఖాజా ముజాఫరుద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.